వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
సోమవారం 2, అక్టోబర్ , 2023 16 పేజీలు

## రైతాంగానికి అగ్రిటెక్ సేవలు భేష్



16లో.. మంత్రి ఎర్రబెల్లి

## సార్వత్రికకు రెఫరెండమ్‌గా

# సింగరేణి ఎన్నికలు



2 లో..



**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి :** సింగరేణిలో ఎన్నికల నగారా మోగడంతో వచ్చే ఫలితాలతో ఆ ప్రభావం కోల్ బెల్ట్ ఏరియా ప్రాంతాల్లో సార్వత్రిక ఎన్నికలపై పడనుందనేది చెప్పకనే చెప్పొచ్చు. మరో 4నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తమవుతూ సీట్ల కేటాయింపుల్లో తలమునకలైన నేపథ్యంలో సింగరేణిలో వచ్చే నెల 28వ తేదీన ఎన్నికలంటూ ఏకంగా నోటిఫికేషన్ విడుదల చేసిన తరుణంలో కార్మిక సంఘాల అనుబంధ రాజకీయ పార్టీలకు కత్తిమీద సాములా మారాయి.

- సార్వత్రిక ఎన్నికల్లో 15 నుంచి 20 సీట్లపై ప్రభావం
- కోల్‌బెల్ట్ ఏరియాల్లో హీటెక్కనున్న ప్రచారహోరు
- రాజకీయ పార్టీల అభ్యర్థులకు తలకుమించిన భారమేనా
- ఎన్నికలను వాయిదా వేయాలంటూ మెజార్టీ సంఘాల డిమాండ్
- నోటిఫికేషన్ విడుదలయ్యాక సాధ్యమయ్యేనా



## గూడు గోడు తీరేనా!

- రాజకీయ క్రీడలో బలవుతున్న పేదోడు
- గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికపై సర్వత్రా విమర్శలు

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** కొట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణలో ఎప్పటికైనా ప్రభుత్వం స్వంతిల్లు మంజూరు చేయకపోతుందా మా కల నిజం కాకపోతుందా అని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరుపేద ప్రజలకు నిరాశే ఎదురైంది. గత నెలలో స్వంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు విడతల వారీగా రూ.3లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్న ప్రకటనతో అప్పులు చేసుకుని, పనులు మానేసుకుని మీ సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్‌ల వద్ద పొద్దంతా లైన్‌లో నిలవడి ధరఖాస్తులు చేసుకున్నా అభ్యర్థులకు కేసిఆర్ ప్రభుత్వంలో పేదలకు ఖచ్చితంగా గృహాలు వస్తాయన్న ఆశతో ఎదురుచూసిన వారికి నిరాశే ఎదురైంది.

2 లో..

## వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

16లో..

**హన్మకొండ,ప్రభాతవార్త :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలు,పిల్లలు దివ్యాంగులు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జెండా ఊపి చేయూత వాహనం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు అపార భవిష్యత్ జ్ఞాన సంపన్నులని వారి ఆలోచన విధానం, సలహాలు సూచనలు పాటిస్తే భవిష్యత్ దిశా నిర్దేశించుకోవచ్చని అన్నారు.

## ఘనంగా 75 వసంతాల వేడుకలు

వరంగల్ ఛాంబర్‌ఆఫ్ కామర్స్అండ్ ఇండస్ట్రీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు



16లో..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



16లో..

జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త :** ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ సీసన్-2 కార్యక్రమంలో శనివారం పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద నిర్వహించిన ఏక్ తారిక్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదానంలో పాల్గొని రోడ్లు ఊడ్చి, చెత్తను తొలగించారు.

# సార్వత్రికకు రెఫరెండమ్‌గా సింగరేణి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర వ్యాప్తంగా 119 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 15 నుంచి 20 ఎమ్మెల్యే సీట్లు కోల్‌బెల్ట్ ఏరియాల్లోనే ఉండటంతో ఇప్పుడు రాజకీయ పార్టీలు సింగరేణిలో సత్తాచాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సింగరేణి ఎన్నికల ఫలితాలు కేవలం సింగరేణి ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్రంలోను పలుప్రాంతాల్లో సైతం ప్రభావం చూపనున్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి ఎన్నికలంటే ఫలితలాపై అందరూ ఆసక్తిగా ఎదరుచూస్తారు. ఈ తరుణంలో ఒక వైపు అధికారాన్ని మూడోసారి చేజిక్కించ్చుకునేందుకు భారసా ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి సార్వత్రిక ఎన్నికల ప్రచారహోరును ప్రారంభించడం. మరోవైపు కాంగ్రెస్, భారసా ఎలాగైనా భారసాను ఓడించి అధికారాన్ని ధక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఐతే అంతకు ముందుగానే సింగరేణి ఎన్నికలు రావడంతో ఆయా పార్టీల అనుబంధ కార్మిక సంఘాలతో సింగరేణిలో ఎన్నికల్లో గెలుపు గుర్రాలుగా నిలిచేందుకు చేయాల్సిన వ్యూహాలపై చర్చలు, కార్మికులను ఏవిధంగా ఆకట్టుకోవాలనే దానిపై ప్రణాళికలను రూపొందిస్తున్నారు. సింగరేణిలో ఎన్నికలకు కేవలం 28 రోజుల వ్యవధి మాత్రమే ఉండటం వెనువెంటనే మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఎలాగైనా ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇప్పటికే తెబొగకాసం లాభాల వాటాన 32 శాతం, ఏరియర్స్ ప్రకటించడంతో ఎన్నికల మ్యానిఫేస్టోలో మరిన్ని ఆకర్షణీయమైన హామీలను గుప్పించే అవకాశం లేకపోలేదు. ఇక ఈ ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఎక్కువకాలం గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చాక తెబొగకాసమే రెండు దఫాలుగా గెలివడం చెప్పుకోదగ్గ విషయషం. సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగో సిపిఐతో కాంగ్రెస్ పొత్తు ఒకే ఐతే ఐన్‌టీయూసీ, ఏఐటీయూసీల కలయిక ఈ దఫా ఎన్నికల్లో భారసా అనుబంద సంఘమైన తెబొగకాసకు ఇబ్బందులు తప్పవనే చెప్పొచ్చు. గతంలో ఎన్నడు ఇటువంటి పరిస్థితులు ఎదురవ్వకపోవడంతో రాజకీయ పార్టీలు అంతగా గుర్తింపు సంఘం ఎన్నికల్లో తలదూర్చేవి కాదు. గడిచిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి సంస్థను ఆధీనంలో ఉంచుకునేందుకు భారసా మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను ప్రచారంలో దింపినప్పటికీ ఈ సారి మాత్రం అంతకంటే ఎక్కువగానే శ్రమించాల్సిన అవసరం ఏంతైనా ఉందనేది చెప్పకనే చెప్పొచ్చు. ఈ సారి కాంగ్రెస్, భాజాపా సైతం సింగరేణిలో పాగా వేసేందుకు సార్వత్రిక ఎన్నికలపై పట్టుసాధించేందుకు ముందస్తుగా సింగరేణిలో ఎలాగైనా గెలిచేందుకు భారీగానే కసరత్తు చేసేందుకు సమాయత్తమవుతున్నట్లు సమాచారం. సింగరేణి ఎన్నికల్లో తెబొగకాసంను మట్టికరిపిస్తే భారసాను కోల్ బెల్ట్ ప్రాంతంలో ఓడించేందుక సులభతరమవుతుందనే యోచనలో ఉన్నారనేది వాస్తవం. అందులో బాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు కోల్ బెల్ట్ ఏరియాలైన మందమర్రి, మంచిర్యాల, రామగుండం, శ్రీరాంపూర్, గొల్లెట్, భూపాలపల్లి తదితర ఏరియాల్లో, కార్మికులకు దసరా బోనాంజోతోపాటు సింగరేణి ఎన్నికలు మాంచి కిక్కునున్నాయనే చెప్పొచ్చు.

### ఎన్నికలు వాయిదా పడేనా..?

మొన్నటి వరకు సింగరేణిలో ఎన్నికలను నిర్వహించాలంటూ స్వరం వినిపించిన కార్మిక సంఘాలు ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఒక్కసారిగా స్వరాన్ని మార్చాయి. ఇప్పుడు ఎన్నికల నిర్వహణ సరికాదని ఎన్నికలను వాయిదా వేయాలంటూ 18 కార్మిక సంఘాలలో 16 కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఇప్పిటీకే ఏఐటీయూసీ, బీఎంఎస్ మినహా కార్మిక సంఘాలన్నీ ఎన్నికలను నిలుపుదల చేయాలంటూ ఎన్నికల సంఘానికి వినతి పత్రాన్ని సైతం అందజేశాయి. ఇదిలా ఉంటే ఇటు యాజమాన్యం సైతం ఎన్నికలను నిలుపుదల చేయాలంటూ కోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్టు సమాచారం. యాజమాన్యం, కార్మిక సంఘాలతో ఎటువంటి సమావేశం నిర్ణయించకుండా అభిప్రాయాలను తీసుకోకుండానే ఏకపక్షంగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదనే వాదనతో ఎన్నికల వాయిదాపై గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.



# అభివృద్ధికే ప్రజల బ్రహ్మారథం

**-ఎన్నికలలో బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి**

**-రూ.2.5కోట్ల వ్యయం గల సీసీ రోడ్లు ప్రారంభం**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలం కోయగూడెం, తాళ్ళగొమ్మూరు, సారపాక గ్రామపంచాయతీలలో సుమారు రూ.2.5కోట్లతో ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన 46 సీసీ రోడ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై బైక్‌పై విస్తృతంగా పర్యటిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయిస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. రాష్ట్రానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని సంక్షేమంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలతో రాష్ట్రం పచ్చగా కళకళాడుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసిఆర్ సర్కారు పెద్దపీట వేస్తున్నదని అన్నారు.

# గూడు గోడు తీరేనా ..?

(మొదటి పేజీ తరువాయి..)

అయితే ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సంబంధిత మండల అధికారులు క్షుణ్ణంగా సర్వే చేసి నిరుపేదలను గుర్తించి వారి నుండి సేకరించిన పూర్తి ఆధారాలను జిల్లా కలెక్టర్‌కు అందించాల్సి ఉంటుంది. అయితే కొందరు రాజకీయ నాయకులు స్వంత పార్టీ కార్యకర్తలకే మంజూరు గుర్తించారు. ఇందులో అన్ని కులను పరిగణలోకి తీసుకుని వారిలో వ్యవసాయ భూమి, ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు పొందని వారు, ఇల్లు లేని వారికి మంజూరు చేయాల్సింది. కానీ నిరుపేదలకు మంజూరు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే మంజూరు చేపించారని గ్రామాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏటూరునాగారం మండలంలో రామన్నగూడెం గ్రామంలో పూర్వం నుండి నిరుపేదలుగా ఉండిపోయిన వారు చాలా మంది ఉన్నారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ కులాల వారిలో ఇప్పటికే ఇల్లు లేని వారు ఉన్నారు. మరి వీరి సంగతి ఏమిటి వారికి ఎందుకు ఇల్లు మంజూరు చెయ్యలేదు. ఇప్పుడు పెట్టిన లిస్టులో ఎవరు పేద వాళ్ళు, ఎవరు ధనికులు అనేది స్పష్టంగా కనిపిస్తుంది.

**మాకు స్వంత ఇట్టి స్థలాలు ఉన్నాయి. కానీ ఇల్లు మంజూరు కాలేదు.**

నా పేరు తాళ్ళపెల్లి రాజేశ్వరి పూర్వం నుండి ఇదే ఊరిలో నివసిస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు పెట్టుకున్నను నాకు రెండు గంటల ఇంటి స్థలం ఉన్నది. ఇల్లు వస్తుందని అనుకున్నాను. నిన్న మొన్నటి వరకు సర్పంచ్ ఎంపీటీసీ నీకు ఇల్లు వస్తుందని అన్నారు. కానీ ఆ లిస్టులో నా పేరు లేదని కన్నీరు మున్నీరు అయ్యాను. నాకు ఇంటి స్థలం తప్పా వేరే గుంట భూమి కూడా లేదని అన్నారు. నా భర్త చనిపోయే 10 సంవత్సరాలుగా అవుతున్న కూలీ పనులు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలను అడుగగా మాకు తెలియదని చెప్పారు. మండల నాయకులను అడిగినా మాకు తెలియదని సమాధానం చెప్తున్నారు. మరి ఎవరు పేర్లు తొలిగించరని గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు, బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నా పేరు సుంకర శ్రీనివాసరావు పూర్వం నుండి ఇదే ఊరిలో నివసిస్తున్నాను. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకున్నాను. నాకు రెండు గుంటల ఇంటి స్థలం ఉంది. ఇల్లు వస్తుందని ఆశించాను, మొన్నటివరకు ఆ నోటా ఈ నోటా ఇల్లు మంజూరు అయ్యింది అన్న మాట సంతోషాన్ని ఇచ్చింది కానీ, విడుదల చేసిన లిస్టులో నా పేరు లేకపోవడంతో నిరాశకు గురయ్యాను. పేదరికంలో ఉండి ఇల్లు కట్టుకోలేని నాకు ఇల్లు మంజూరు చేయకుండా కొందరికి ఒకే ఇంట్లో ఇద్దరికి, ఉద్యోగం చేసే వారికి డాబాలు, భూములు ఉన్నవారికి ఒకే ఇంట్లో రెండు ఎలా మంజూరు చేస్తారు. దీనికి ముఖ్య కారకులు ఎవరని ఆవేదన వ్యక్తం చేశారు.

వచ్చేది ఎలక్షన్ సమయం ఉన్నందున ఇలాంటి మోసపూరిత పనులు చేసి నిరుపేదల ఆశను, నిప్పుల్లో వేసిన వారికి తగిన బుద్ధి చెపుతాం అని మీడియా ముందు వాపోయారు. ఈ విషయం మీద జిల్లా కలెక్టర్ మరలా వెరిఫికేషన్ చేపించి అర్హులైన పేద వారికి మాత్రమే ఈ గృహలక్ష్మి పథకాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలతో పాటు నేను కోరుతున్నానని తన బాధను వ్యక్తం చేశారు.

# రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంఫియన్‌షిప్‌లో భద్రాద్రి జిల్లాకు 32 పతకాలు

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



సెప్టెంబర్, 30, అక్టోబర్ 1న జరిగిన కరీంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్ షిప్‌లో భద్రాద్రి జిల్లా అథెట్లు 35 మంది పాల్గొని 32 పతకాలు గెలుపొందారని జిల్లా అథెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ స్టేడి యంలో జరిగిన పోటీల్లో జిల్లా జట్టు పాల్గొని 32 పతకాలు సాధించినట్టు తెలిపారు. ఇందులో 7 బంగారు, 16 రజిత పతకాలు, 9 కాంస్య పతకాలు గెలుఎఎపొందినట్టు తెలిపారు. పాల్వంచకు చెందిన అభినవ నాయక్ లాంగ్ జంప్‌లో బంగారు పతకం, 400 మీటర్ల హర్డిల్స్ పరుగు పందెంలో రజిత పతకం, జి. సిద్దివినయ్, హైజంపులో బంగారు పతకం మరియు ట్రిపుల్ జంపులో రజిత పతకం, కొత్తగూడెంకు చెందిన జరుపుల దీక్షిత్, షాట్‌ఫుట్‌లో బంగారు పతకం, ఎం. సంగీత 5000 మీటర్ల నడకలో బంగారు పతకం, ఎ.వందన డ్రిస్కస్‌గ్రోలో బంగారు పతకం మరియు షాట్‌ఫుట్‌లో రజిత పతకం, ఎం.ఇందు 3000 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, మరియు 1500 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, భద్రాచలానికి చెందిన వర్స రాజు, 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం మరియు 400 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, షేక్.అమెరిన్ 80 మీటర్ల హర్డిల్స్‌లో రజిత పకం, టేకులపల్లికి చెందిన బానోతు పవన్ కల్యాణ్ 400 మీటర్ల హర్డిల్స్ రజిత పతకం, రుద్రంపూర్‌కు చెందిన పిఎస్.అభిలాస్ 200 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, పాల్వంచకు చెందిన పి.పిన్వాస్ లాంగ్‌జంపులో రజిత పతకం, ఎం.రితీష్ హైజంపులో రజిత పతకం, ప్రణయ్ నాయక్ 80 మీటర్ల హర్డిల్స్‌లో రజిత పతకం, ఎం.సంగీత, ఎం.ఇందు, ఎం.సింధు, టి.శ్రీతేజ మెడ్లి రిలేలో రజిత పతకం, రామవరానికి చెందిన షేక్.రియాజ్‌పాషా షాట్‌ఫుట్ మరియు డిస్క్రత్రోలో రెండు కాంసనయ పతకాలు, పాల్వంచకు చెందిన బి.దేఖేష్ సౌమిత 400 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకం, ఎం.అఖిల 3000 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, టి.శ్రీ తేజ 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, అభినవ నాయక్, బి.దేఖేస్, ఎం.అఖిల, ప్రేమ్ కుమార్‌లు మెడ్లి రిలేలో కాంసనయ పతకం గెలుపొందారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను కోచ్‌లు డి.మల్లిఖార్జున, పి.నాగేందర్, గిరిప్రసాద్, శివలను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ జివికె.మనోహరరావు, అధ్యక్షులు గొట్టపు రాధాకృష్ణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.

## అధికారిక లాంఛనాలతో హెడ్ కానిస్టేబుల్

# శ్రీదేవి అంత్యక్రియలు



### అంత్యక్రియలకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 1 - ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ప్రమాదశాత్తు మరణిం చిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి భౌతిక కాయా నికి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం అధికారిక లాంఛనాలతో పోలీసు అధికారులు అంత్య క్రియలు నిర్వహించారు.

మేదరబస్తీలోని వారి స్వగృహం నుంచి మొదలైన అంతిమయాత్ర సూపర్‌బజార్ మీదుగా పాత డిపో రోడ్‌లోని హిందూ శ్మశాన వాటికలో జిల్లా సాయుధ దళ పోలీసుల చేత పరేడ్ నిర్వహించి మూడుసార్లు గాల్లోకి కాలునపలు జరిపి అంత్యక్రియలను జరిపించారు. శ్రీదేవి మృతితో బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులను పోలీసు అధికారులు ఆత్మస్థైర్యాన్ని నింపారు.



# విద్యుత్ షాక్‌తో గిరిజన రైతు మృతి



**చెన్నారావుపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
విద్యుత్ షాక్ తగిలి గిరిజన రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని బోడ మాణిక్య తండా గ్రామంలో ఆదివారం సాయంత్రం నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.తండాకు చెందిన బోడ సురేష్(32) అనే వ్యక్తి కొద్దిపాటి వ్యవసాయంతో పాటు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటాడన్నారు.రోజు మాదిరిగానే సాయంత్రం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య సుజాత కుమార్తె ఉన్నారు. సురేష్ అకాల మరణంతో తండాలో విషాద ఛాయాలు అలముకున్నాయి. భర్త మృతదేహం వద్ద భార్య రోదించిన తీరు పలువురికి కంటతడి పెట్టించింది.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## అడ్వకేట్ సుధాకర్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన నర్సంపేటకు చెందిన సీని యర్ అడ్వకేట్ కల్లెపెల్లి సుధాకర్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట క్లస్టర్ బాధ్యులు, కార్యకర్తలు, తోటి న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

**నెక్కొండ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
నెక్కొండ మండంలోని రామన్నకుంట తండా గ్రామంలో హనుమాన్ బజారుకు గ్రామ పంచాయతీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ గుగులోతు రవీందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాకావత్ నరసింహ, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంను ఢీకొట్టిన ఆటో

### ఐదుగురికి గాయాలు



**గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త**
రోడ్డుపై ఆగిఉన్న డిసిఎంను ఓ ఆటో ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కేసముద్రం మండలం కోరుకొండపల్లి శివారు మేఘ్యాతండాకు చెందిన పలువురు ఆదివారం గుంజేడు ముసలమ్మ జాతరకు వెళ్లి ఆటోలో తిరిగివస్తున్న క్రమంలో మండలంలోని మర్రిమిట్ట సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న డిసిఎంను ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న రాములు, విజేందర్, సతీష్, రాజన్న, సోములు అనే వ్యక్తులకు గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని గూడూరు సిహెచ్‌సికి తరలించి చికిత్స చేయించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**జఫర్‌గడ్, అక్టోబరు 1 ప్రభాతవార్త :**
మండలంలోని తీగారం గ్రామ శివారు హనుమాన్ తండాకు చెందిన బానోతు భాష అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. హనుమాన్ తండాకు చెందిన భాషకు కొద్దిపాటి వ్యవసాయం ఉండగా దాంతోపాటు కొంత భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడని ఈ క్రమంలో వ్యవసాయంలో ఆశించినంత దిగుబడి రాక తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో మనోవేదనకు గురై గత వారం రోజుల క్రితం ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందుతాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా ఆదివారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు స్ఐ మహేందర్ తెలిపారు. కేసునమోద దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహాసభకు తరలిన ముదిరాజ్ కులస్తులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన మహాజన ముదిరాజ్ కుటస్తులు తరలి వెళ్లారు.హలో ముదిరాజ్ ఛలో పరకాల కోసం మండలంలోని అక్కచెడా గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లారు.వెళ్లిన వారిలో ముగ్ధంపురం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బోనగిరి స్వామి, అక్కలచెడ కులపెద్దలు ముత్యం యాకయ్య, పెదమ్మల రాజేందర్, ముత్యం వీరస్వామి, తూటి సాంబరావులు, ముత్యం భద్రయ్య, ఈర్ల శ్రీను, ముత్యం రాజు, బోనగిరి నర్సయ్య, బోనగిరి కొమ్మాలు, తూటి సారయ్య, కేషబోయిన వెంకన్న, నూకల సదానందం, ముత్యం రామస్వామి, పెద్దమ్మల వీరన్న, బోనగిరి ప్రశాంత్, కుక్కల అనిల్, ఈర్ల వీరన్న, ఈర్ల రాంచంద్రు, సారయ్య, సాంబయ్య, సంకెళ్ల శ్రీకాంత్, చిలుక రాజేష్ తదితరులు వెళ్లారు.

## మృతురాలు కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మండలంలోని పాత ముగ్ధంపురంలో మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు.గ్రామానికి చెందిన ఇజ్జగిరి సుశీల అనే వృద్ధురాలు మృతి చెందగా విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ బషీర్లు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉపాధ్యక్షులు పోలేపల్లి రమేష్, యూత్ అధ్యక్షులు నాంపల్లి లక్ష్మణ్.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాంపల్లి మల్లయ్య, చెరుపల్లి రాజు, సదరం రాజు, సుంకరి చిరంజీవి, పటాన్ వలి, మైదాం బాబు, జన్ను రమేష్, సుంకరి సాంబయ్య, జన్ను సమ్మయ్య, ఇటుకలా రమేష్, కొయ్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దుగ్గొండి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు.మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ ప్రోగ్రామం ఆదివారం నిర్వహించారు.ముందుగా ర్యాలీ చేశారు.ఆసుపత్రి ఆవరణలో శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దని అన్నారు.మన పరిసరాల చుట్టు గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాజ్, హెచ్‌ఆర్‌వో సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, చాణిక్య, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఆశా కార్యకర్తలు సరళ, సునీత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కండేయ ఆలయానికి నిధులు మంజూరు చేయాలి



**చెన్నారావుపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్నటువంటి మార్కండేయ ఆలయానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ అన్నారు.ఈ మేరకు గ్రామంలో అభివృద్ధికి నోచుకోక ఉన్నటువంటి ఆలయాన్ని కుల సంఘాల బాధ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధిక సంఖ్యలో పద్మశాలి కులస్తులు ఉన్నారన్నారు. గ్రామంలో పద్మశాలి సంఘం అభివృద్ధికై సంఘ సభ్యులు పైసలు పోగేసి గతంలో సొంతంగా ఒకటిన్నర ఎకరా భూమి కొనుగోలు చేయడం జరిగింది. పద్మశాలి కులస్తుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సంఘానికి వెంటనే కమ్యూనిటీ హాల్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఆలయ నిర్మాణం సంబంధించి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలన్నారు.బిసి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల రుణం ఇచ్చిన విధంగా పద్మశాలిలో కూడా రుణాలు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అనుమానుల భాస్కర్, చింతకింది వీరయ్య, రుద్ర రాజు, చింతకింది రాకేష్, అందే యాకరాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురంలో స్వచ్ఛతా హి సేవ వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మండలంలోని లింగాపురం గ్రామంలో స్వచ్చతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో ధాన్యలక్ష్మి పురుషుల పొదుపు సంఘం సభ్యులు సంఘం ఆవరణలో శ్రమదానం చేసి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు నామొజు బ్రాహ్మాచారి, అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ, హేమలత, భూషణబోయిన ఐలయ్య, కాటి మొగిలి, ఎలుగోయ రవి, బొంత రాజు, నరిగే శ్రీను, గన్నెవరం శంకర య్య, గణకుల మినుముల రాజేందర్, రామగిరి యాకయ్య, రెడ్డబోయిన చంద్రమౌళి, గొట్టే ఐలయ్య, బొమ్మెర కుమారస్వామి, నిమ్మనబోయిన మొగిలి, నిమ్మనబోయిన రాజు, ఒరంగంటి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మండలంలోని రేఖంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఇమ్మడి యుగేందర్ తండ్రి ఇమ్మడి చేరాలు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మృతిడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మె ల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ పరామర్శలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాటకల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, పోన్నం మొగిలి, అంకేశి కమలాకర్, మట్ట రాజు, నూతనకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-కార్మికులకు కమ్యూనిటీ హాల్, డబుల్ బెడ్ రూం కేటాయించాలి -ప్రధాన రహదారి నుండి మార్కెట్ వరకు కార్మికుల ర్యాలీ -మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీలక్ష్మీ గణపతి భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండలంలోని తాపీ మేస్త్రీ పేయింటింగ్ ఎలక్ట్రీషియన్ సెంట్రింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారి నుండి మార్కెట్ వరకు ర్యాలీగా వెళ్లి మార్కెట్లో సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీలక్ష్మీ గణపతి భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మాట్లాడారు. 30సంవత్సరాల నుండి కార్మికులుగా పనిచేసున్నప్పటికీ మండలంలోని కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం లేదన్నారు. మండలకేంద్రంలో కార్మికులకు కమ్యూనిటీ హాల్, డబుల్‌బెడ్ రూంవ, పనికి వెళ్లే కార్మికులకు అడ్డాలను ఏర్పాటు చేయాలని సమావేశంలో తెలిపారు. అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన వారికి ఫెన్షన్ అందజేయాలని కార్మికులకు ద్విచక్రవ వాహనాలు ఇవ్వాలని పని స్థలాల్లో కార్మికలు చనిపోతే రూ.10లక్షలు, సహజ మరణం అయితే ఎక్స్ గ్రేషియా అందించాలని తెలిపారు. అదేవిధంగా నిర్మాణ కార్మికులకు మెటీరియల్ లోన్స్ నిమిత్తం 10లక్షల వరకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిని లోన్స్ ఇవ్వాలని వారు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులకు ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు అందదం లేదని తెలిపారు. వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమావేశానికి హజరైన సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటీసీ శివశంకర్ గౌడ్, చైర్మన్ పూర్ణచందర్ రెడ్డిలకు వినతి పత్రాన్ని అందజేపినట్లు ఎమ్మెల్యేకు తెలుపాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సల్వాది సదానందం, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆనందం, పెండింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసీం, ఎల్కక్ట్రీషియన్ అధ్యక్షుడు చిర్ర మధు, సెంట్రింగ్ అధ్యక్షుడు జైపాల్, మేకల రాజ్ కుమార్, గడ్డం శ్రీహరి, గడ్డం వెంకటేశ్వర్లు, చింతలచెర్ల ఆనందం, శివరాత్రి సారయ్య, మామిండ్ల రాజు, భిక్షపతి సదయ్య చంద్రయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

**-కార్మికులకు మద్ధతు తెలిపిన గండ్ర సత్యనారాయణ రావు**

మడంలకేంద్రంలోని శ్రీలక్ష్మీ గణపతి భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు కార్మికులకు మద్ధతు తెలిపారు. ఈసందర్భంగా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికలుందరికీ కమ్యూనిటీ హాల్, డబుల్‌బెడ్ రూం, కార్మికులకు ఫెన్షన్ వారి డిమాండ్లను పరిష్కరించి కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, సీనీయర్ నాయకులు మామిళ్ల మల్లిఖార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఒడిపిలవంచలో హెల్త్ సెంటర్‌కు భూమి పూజ



**కాటారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో సర్పంచ్ కోడి రవికుమార్ ఆధ్వర్యంలో హెల్త్‌సెంటర్‌కు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసినట్లు ఆదివారం తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నరివెద్ది మాధవి, వావిళ్ల దుర్గయ్య, వేముల రాధాకృష్ణ, వడ్లకొండ రమ, ఏఎన్‌ఎం శ్యామల, మెడికల్ ఏఇ నితిన్, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**మొగుళ్లపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత పరిరక్షణపై 45 మంది ఎన్‌సిసి విద్యార్థులతో అవగాహన ర్యాలిని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎల్.కుమారస్వామి మాట్లాడారు. వ్యక్తిగత కిలో మీటర్ ఎక్కడి శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, చెట్లను నాటట వాటిని పరిరక్షించుట, ప్లాస్టిక్ నివారణ, వ్యర్థాలను తొలగించుట మొదలగు అంశాల గూర్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో ఎన్‌సిసి అధికారి రాజయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యాస్మిన్, ఏఎన్‌ఎం సులోచన, గ్రామ యువకులు సుశాంత్, విజయ్, కేతేశ్వర్, ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ సాధించేంత వరకు పోరాటం ఆగదు

**-నాయకపోడ్ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి**
**-లక్ష్మీదేవర్లకు ప్రభుత్వమే రంగులు అద్దించాలి**
**-నాయకపోడ్ కులస్థులకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి**
**-నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య**

**మహాముత్తారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



నాయకపోడ్ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని నాయకపోడ్ సేవా సంఘం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య అన్నారు. ఆదివారం జిల్లాలోని మహాముత్తారం మండలకేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో నాయకపోడ్ సేవా సంఘం మహాముత్తారం మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకపోడ్ సేవా సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ.. నాయకపోడ్ కులస్థులు ఐక్యమత్యంతో ఉండి ఐటిడిఏను సాధించేంత వరకు పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. నాయకపోడ్ కులస్థులను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి కులస్థుల అభివృద్ధికై ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాయకపోడ్ కులస్థుల ఆరాధ్య దైవాలైన లక్ష్మీ దేవర, పోతరాజు తదితర దేవర్లకు ప్రభుత్వం రంగులను అద్దించేలా కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్యతో పాటు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, జిల్లా ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోషయ్య, నాయకపోడ్ సంఘం రాష్ట్ర నాయకులు పోలం మల్లేష్, డివిజన్ అధ్యక్షుడు గాదె రవీందర్,సుంకరి మల్లయ్య, గొరిగె కిరణ్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బైరి కొమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇనుముల మల్లేష్, దేవరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని విధులు బహిష్కరించి నిరసన




**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఏడవ రోజు ఆదివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విధులను బహిష్కరించి యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని నిరసన వ్యక్తంచేయడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వ విద్యాల యాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ మధుకర్‌రావు,డాక్టర్ జరుపుల చందులాల్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డా.దామెర భిక్షపతి, డాక్టర్ అనిల్‌కుమార్, మంజుల, డా.కల్పన, రాజన్‌బాబు, డా.దేవేందర్, ప్రసన్న రాణి, ఆర్‌డి.ప్రసాద్, చంద్రశేఖర్, డాక్టర్ మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ సేవా ట్రస్టును సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

**రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య**
**ములుగు ఆత్మ చైర్మన్ చంద చక్రపాణి**

**ములుగు, ఆక్టోబర్ 1, ప్రభాతవార్త :**



విశ్వభారత్ పారీట తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, రిటైర్డు ప్రొఫెసర్ డిఎం రవి ప్రసాద్ ఆహ్వానం మేరకు ఆదివారం హైదరాబాద్ లోని పోచారం ప్రాంతంలోని అమ్మా-నాన్న సేవా ట్రస్టు అనాథ ఆశ్రమాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య, ములుగు ఆత్మ చైర్మన్ చంద చక్రపాణి తో కలిసి సందర్శిరచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో వృద్దులకు, అనాథలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే సేవా ట్రస్టును నడిపిస్తున్న సంస్థ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ డి.ఎం రవి ప్రసాద్‌ను అభినందనీయులని అన్నారు. రిటైర్డు అయ్యాక శేష జీవితం ప్రజా సేవకు అంకితం చేసే రవి ప్రసాద్ సార్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెంచాల రాజు, డాకూరి బిక్షం, జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ గ్రామ పంచాయతీలో స్వచ్ఛ హీ సేవా శ్రమదానం

**గణపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీలోని మెయిన్ రోడ్ బైక్ శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, ఎంపిడిఓ లెక్కల అరుంధతిలు పాల్గొన్నారు. జాతిపత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 10గంటలకు ప్రతి కుటుంబం తమ చుట్టూ పక్కలను పరిశుభ్రంగా చేస్తే జబ్బులు అనేవి మన దరికి చేరవని అన్నారు. స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు ప్రతిరోజు స్వచ్ఛతా మీద రకరకాల కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీలు సుధర్మ మలహలరావు, చెన్నూరి రమ-మధూకర్, ఉపసర్పంచ్ రజియ, వార్డు సభ్యులు విద్యాసాగర్, అంజద్, కల్లెపు రవి, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, సీసీ శకుంతల, ఎస్‌జి గ్రూపు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నేడు సామూహిక ఆత్మార్పణకు సిద్ధం

**- కేయూ విద్యార్థి జేఏసీ**

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 1 ప్రభాతవార్త :

నేడు (సోమవారం) సామూహిక ఆత్మార్పణకు సిద్ధమని కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు తెలిపారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీహెచ్‌డీ అడ్మిషన్‌లలో అవకతవకలు ఉన్నాయని, వాటిని ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. ఈసందర్భంగా వాటిపై 46పేజీల బుక్ విడుదల చేశామని తెలిపారు. వాటిపై బహిరంగ చర్చకు వీసీ, రిజిస్ట్రార్‌లు వారి డీన్స్ బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు రాకుండా ఎందుకు మౌనంగా ఉంటున్నారని, ఎలాంటి తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం ఏముందన్నారు. వ్యాయామ విద్య, న్యాయ, రాజనీతి శాస్త్రంలో, కంప్యూటర్ సైన్స్, ఫార్మసీ విభాగాలలో అవకతవకలు జరిగాయని తెలిపారు. బహిరంగ చర్చలో మా విద్యార్థులది తప్పు అయితే ముక్కు నేలకు రాసి దీక్ష విరమించుకుని యూనివర్శిటీ విడిచి వెళ్తాం అని సవాల్ విసిరారు. ఒకవేళ తప్పు మీది అయితే వీసీ, రిజిస్ట్రార్, డీన్స్ మీ మీ పదవులకు



రాజీనామా చేసి యూనివర్శిటీని విడిచి వెళ్తారా అని ప్రశ్నించారు. రేపుఉదయం 11గంటలకు విసీ, రిజిస్ట్రార్, డీన్స్ వారి దగ్గర ఉన్న ఆధారాలతో దూర విద్య ప్రాంగణంలోని దీక్ష స్థలి ప్రాంతానికి రాకపోతే 12గంటల వరకు విద్యార్థులందరూ రేపు గాంధీ జయంతి సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం ముందు సామూహిక ఆత్మార్పణ చేసుకుంటామన్నారు.

# గిరిజనశక్తి పోరాట ఫలితమే ప్రధాని మోడీ ప్రకటన

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 1 ప్రభాతవార్త :

గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకై రాష్ట్రంలో పోరాటం చేసిన ఏకైక సంఘం గిరిజన శక్తి గత ఆరుసంవత్సరాలలో ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటుపై రాష్ట్రంలోని అన్ని రాజకీయ, ప్రజాసంఘాలను కలుపుకుని అఖిలపక్షాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్ తెలిపారు. ఉస్మానియా, కేయూలో గిరిజన మేధావులతో, విద్యార్థిసంఘాలతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర శరత్‌నాయక్ ఆధ్వర్య



ంలో గిరిజన శక్తి వ్యవస్థాప కులు డా.వెంకటేశ్ చౌహాన్, డా.రాజారాం నాయక్ ఆదేవాల మేరకు కేంద్ర మంత్రులను వివిధ రాష్ట్రాల రాజకీయ పార్టీల ఎంపీలను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని రాజునాయక్ తెలిపారు. గిరిజన శక్తి పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం–2014లోని సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీని ఎట్టకేలకు వచ్చేవిద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు ఈరోజు ప్రధాని నరేంద్రమోడీ మహబూబ్‌నగర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రకటించడాన్ని గిరిజన శక్తి స్వాగతిస్తుందన్నారు. ఈ ఉద్యమంలో భాగస్వాములైన గిరిజన శక్తి సైనికులకు వెంటుండి నడిపించిన మేధావులకు, ఉద్యోగు లకు, జాతీ శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు, మండల నియోజకవర్గస్థాయి నాయకులందరికి ముఖ్యంగా యూనివర్శిటీస్థాయిలో పోరాడిన ప్రతీ ఒక్క విద్యార్థిని విద్యార్థులకుగిరిజనశక్తి తరుపున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గిరిజన శక్తి మరింత ఎక్కువగా గిరిజన హక్కుల సాధనకై పోరాటం చేస్తుందని, వాటిలో కూడా మీ అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అదేవిధంగా గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకు అంగీకరించిన ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని తెలిపారు.

# బుద్ధభవన్ స్ఫూర్తితోనే ఈ స్థాయికి వచ్చాను

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

హన్మకొండ,ప్రభాతవార్త

తన లాంటి సామాన్యున్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన ఘనత బుద్ధ భవన్‌దే అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండ కుమార్‌పల్లిలో గల బుద్ధభవన్ పున నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమార్‌పల్లి,బుద్ధభవన్ ప్రాంతంలోని సమస్యలపైన తన సోదరుడు ప్రణయ్‌భాస ్కర్ కొట్లాడటం జరిగిందని



అన్నారు. తాను స్థానికంగా ఇక్కడ తమ సోదరులు విజయ్‌భాస్కర్ ఉండేవారమని అదే విధంగా పాటలు పాడే సారంగపాణి శంకర్ ఉండేవారని అన్నారు.సమాజానికి అంబేద్కర్ చెప్పినట్లు ప్లే బ్యాక్ టు సొసైటీ అన్నట్లు ఈ లక్ష్యంతోనే వేతనాన్ని కూడా ఈ ప్రాంత బిడ్డలకు పంచడం జరిగిందని అందులో తాను కూడా భాగస్వామ్యం అవుతానని అనా ్నరు.బుద్ధభవన్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు బిఆర్ అంబేద్కర్, రాజ్, సిద్దార్థ, బిఆర్ లెనిన్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి,నాయకులు కొట్టెపాక రవి,కార్పొరేటర్‌లుపోతుల శ్రీమాన్, నర్సింగ రావు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు తాడిశెట్టి విదా ్య సాగర్,జోరిక రమేష్, వీరగంటి రవీందర్, పుప్పాల ప్రభాకర్, సతీష్,చీకటి ఆనంద్, లక్ష్మినారాయణ, రాజేంద్ర ప్రసాద్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో కాంగ్రెస్ నాయకులు చేరిక

రాయపర్తి, అక్టోబర్ 01, ప్రభాతవార్త

మండలంలోని సన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నపాక రవి, చిన్నపాక చారేష్, చిన్నపాక సురేష్, చేరిపల్లి వెంకన్న, చేరిపల్లి దర్గయ్య, చిన్నపాక శ్రీకాంత్, అనిల్, దయాకర్, మని, విజయ్, ప్రవీణ్, చేరిపల్లి శ్రీకార్, చిన్నపాక మధు సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలామాస సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్లు, పార్టీ నాయకులు సురేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 01, ప్రభాతవార్త



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా రైతు బంధు డైరెక్టర్ మందాటి సుదర్శన్ రెడ్డి తండ్రి మందాటి సోమిరెడ్డి, తిర్మలాయపల్లి గ్రామ టిఆర్ఎస్ నాయకులు మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి జినుగు బుచ్చిరెడ్డిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి చిత్రపటాలకు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్ రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎండి నయిాం, సర్పంచులు కందికట్ల స్వామి, గజవెల్లి అనంతప్రసాద్, మండల నాయకులు గజవెల్లి శేఖర్, సంకినేని ఏళ్లస్వామి తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

పరకాల,ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా పని చేస్తామని పరకాల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి అన్నారు.ఆదివారం స్వచ్ఛత హీ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలో పరిసరాలను శుభ్రం చేసి ప్లాస్టిక్‌ను ఏరివేసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సుజాతసాయి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.చెత్తను రోడ్ల మీద పడేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని వార్డు శుభ్రంగా ఉంచుకోవడం వలన ఎలాంటి అనారోగ్యాలకు తావు లేకుండా ఉంటుందని సూచించారు.ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణం పరిశుభ్రంగా ఉండడం వలన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని ఎలాంటి అనారోగ్యాల పాలవకుండా ఉంటారని హితవు పలికారు.ప్లాస్టిక్‌ను నిషేదించాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు కో–ఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ,వార్డు అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు, అజిమియ,యూత్ నాయకులు గణేష్,రాజు, స్వామి,చారి, రబా ్బనీ,వార్డు ఆఫీసర్ రాజమణి,మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సింహాలు స్వైర విహారం

పరకాల,ప్రభాతవార్త



పరకాల పట్టణ గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు హడలెత్తి పోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు అన్ని వార్డుల్లో ఎక్కడ చూసిన కుక్కలు బాటసారులు, వాహనదారులపై దాడి చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటు న్నాయి.పట్టణంలోని ఆకువాడ,రాంనగర్, జయా థియేటర్ పిట్ట వాడ,ఆదర్శనగర్ తదితరప్రాంతంలోని వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో ఇంటి నుండి బయ టకు రావాలంటే భయంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహ నాలపై వెళ్లే వారి వెంట పడతుండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురివుతున్నారు.సంబంధిత మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నాఫలితం లేకపోయిందని ప్రజలు వాపోతు న్నారు. కుక్కలను నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## తపాల కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**చీపురు పట్టిన పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్**

పరకాల,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు గంటపాటు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం పరకాల ప్రధాన తపాలా కార్యాల యంలో ఆదివారం నిర్వహించారు. పరకాల సబ ్డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్ అనంత రామ్ నాయక్ గంటపాటు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా అనంత రామ్‌నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా ఒక గొప్ప కార్యక్రమం అని గాందీజి కన్న కళకు స్వచ్ఛమైన భారతదేశం నిర్మాణంలో స్వచ్ఛతా మాసోత్సవాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా ప్రతి ఒక్కరూ విదిగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను వాడాలని ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని సూచించారు.మంచి పరిస ్రాలు మంచి ఆలోచనలకు దోహదపడతాయని మానసిక శారీరక, దృడమైన సమాజం ఏర్పాటుకు పరిశుభ్రమైన వాతావరణం దోహదపడు తుందన్నారు.

# సీనియర్ సిటిజన్స్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటా

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

సీనియర్ సిటిజన్స్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం నర్సంపేట పట్టణంలో ఎంఆర్ఓ కార్యాలయం నందు సీనియర్ సిటిజన్స్ అసోసాయేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయోవృద్ధులు సీనియర్ సిటిజన్స్ సమాజానికి గొప్ప ఆస్తిగా భావించాలని అన్నారు. వారి యొక్క అనుభవం, వారి సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. వయోవృద్ధులు వారి యొక్క కుటుంబ సమస్యల పట్ల మరియు వారి యొక్క ఆరోగ్య సమస్య పట్ల జాగ్రత్త వహించాలి, వాళ్ళు ఎదుర్కొనే ప్రతి సమస్యకు నేను ఎల్లప్పు అండగా ఉంటానని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కోసం రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించడం జరిగింది. త్వరలో వాటిని ప్రారంభిస్తాను. సీనియర్ సిటిజన్స్ చాలా అనుభవజ్ఞులు, నర్సంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరుతున్నాను. వయో వృద్ధులకు సంబంధించిన అన్ని రకాల వైద్య సదుపాయాలను నర్సంపేట పట్టణంలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. మెడికల్ కళాశాలతో పాటు క్రిటికల్ కేర్ సెంటర్



మరియు టి డయాగ్నస్టిక్ సెంటర్ కూడా అందుబాటులో ఉందని అన్నారు. ప్రతిక్షణం ఆరోగ్యం గురించి జాగ్రత్తగా తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, అసోసియేషన్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మతోన్మాద నియంతృత్వ పాలనకు బహుజన వాదమే ప్రత్యామ్నాయం

**-సామాజిక ఉద్యమ నేత డాక్టర్ జగదీశ్వర్**

**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మతోన్మాదానికి నియంతృత్వానికి బహుజన వాదమే ఏకైక ప్రత్యామ్నాయమని సామాజిక ఉద్యమ నేత ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. ఆదివారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రస్తుత ఎన్నికలు బహుజనుల పాత్ర అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నియోజకవర్గ కన్వీనర్ వంగల రాగసుధ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి వివిధ ప్రజాసంఘాల బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ దేశంలో వ్యక్తి స్వేచ్ఛను హరిస్తూ మనోభావాలను దెబ్బతీసే విధంగా రాజ్యాంగ హక్కులను కాలరస్తూ మతోన్మాదం నియంతృత్వం తెచ్చరిల్లిపోతున్నాయని నివారించాల్సిన పాలకులే ఊతమిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ అగ్రకుల ఆధిపత్యాన్ని నిలువరించాలంటే రాజకీయాలకు అతీతంగా దళితుల



గిరిజనులు మైనార్టీలు బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలని అందుకు ఎన్నికలు ఒక మంచి అవకాశం అని ఆ దిశలో బిఎల్ఎఫ్ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అవకాశవాద అవినీతి రాజకీయాలను ఎండగట్టాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా ప్రదాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

బిఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అవినీతికర అవకాశవాద రాజకీయాలను అంతముందించేందుకు కమ్యూనిస్టులు అంబేద్కరిస్టులు ఐక్యం కావాలని ఓటంకు డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టే పార్టీలను అభ్యర్థులను దూరం పెట్టే విధంగా చైతన్య పరచాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బహుజన వాదాన్ని బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో టీపీఎఫ్ జిల్లా బాధ్యుడు జనగాం కుమారస్వామి, బిఎల్ఎఫ్ జిల్లా బాధ్యులు నర్ర ప్రతాప్, కుసుంబ బాబారావు, బీసీ సంఘం డివిజన్ అధ్యక్షుడు దేగల శ్రీనివాస్, బహుజన ఐక్యవేదిక డివిజన్ బాధ్యులు డాక్టర్ పెండెం భాస్కర్, కొర్ర రమేష్, మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్కే జావిద్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, పిడిఎస్‌యు జిల్లా నాయకుడు గుర్రం అజయ్, ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, నాగేల్లి కొమురయ్య, జనగాం లక్ష్మయ్య, శ్రీరామోజు జయ కుమార్, మార్త నాగరాజు, సిరిబొమ్మల భాస్కర్, కలకోట్ల యాదగిరి, సింగతి కిరణ్ కుమార్, దామ సాంబయ్య, బిందు, అల్లి సాబ్, ఘటికే మొగిలి, పద్మక్క, క్రాంతి, సాయి, కేతం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన లక్ష్యం

**-శ్రీనివాస్ గుప్తా**



**నల్లబెల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే లక్ష్యంగా పోరాడి సాధించుకుంటామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ మహానగరంలో జరుగు ఆర్యవైశ్య గర్జన మహాసభకు నల్లబెల్లి మండలం సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా అధ్యక్షతన బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అగ్రకులంగా ఉన్న ఆర్యవైశ్యులలో చాలా మంది కుటుంబాలు బీదరికంలో కొట్టుమిట్టాడుతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పన దొరుకుతుందనే ఉద్దేశంతోనే వైశ్య కార్పొరేషన్ కొరకు రాజకీయాలకు అతీతంగా పోరాడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైశ్య గర్జన సభకు వెళ్లే వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి మురికి మనోహర్, పట్టణ సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్, కార్యదర్శి వెలగందుల పూర్ణచందర్, కోశాధికారి శివరాత్రి శ్రీనివాస్, సభ్యులు నీలా శ్రీనివాస్, పుల్లూరి శివప్రసాద్, మల్యాల శివకుమార్, వెంకటేష్, శ్రీకాంత్, నాగరాజు, వీరయ్య, అక్షిత్, అనుదీప్, రాజయ్య, నవీన్, భువనేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం

**-ఆత్మీయ సమావేశం**

**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రతి జనసేన పార్టీ కార్యకర్త భద్రత, భరోసా కోసం 50 వేల రూ. ప్రమాద భీమా 5 లక్షల రూపాయల జీవిత భీమాతో కూడిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు అందజేశారు. ఈ సమావేశంలో శివకోటి యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా తన కార్యకర్తలకు అండగా 5 లక్షల రూపాయల భీమా ఇస్తున్నారని అన్నారు. అలాగే నర్సంపేట నియోజకవర్గంలో దాదాపు 300 మంది కార్యకర్తలు 500 రూపాయలు చెల్లించి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త నర్సంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురవేసేలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు వంగ మధు, షేక్ హెస్సేన్, ఉడుగుల క్రాంతి, గంగుల రంజిత్, ప్రదాన కార్యదర్శులు ఒర్సు రాజేందర్, గాండ్ల అరుణ్, కార్యవర్గ సభ్యులు బొబ్బ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్, కొమ్ము రంజిత్, రాపోలు సురేష్, గద్దల కిరణ్, మిలాస్, లహరి, రణదీప్, సూర్య, రవి, భార్గవి, నితిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

రూ.2 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిది లోని 21వ వార్డుకు చెందిన పాలకుర్తి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయనిధి నుండి రూ.2 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కును వారి కుటుంబ సభ్యలకు అదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ముఖ్య నాయకులు గుంటి రజిని కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి విద్యార్థులకు జిల్లాస్థాయి ప్రథమ బహుమతి

**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



గీతాంజలి విద్యార్థులకు జిల్లాస్థాయి ప్రథమ బహుమతి పొందారు. వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్‌లో నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో నర్సంపేటలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు జి.శ్రీనిధి, సహస్ర, చనస్య, కే.శ్రీనిధి, వర్ణిక, అక్షిత, నాగశృతిలు పాల్గొని జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులను గౌరవ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధాన జరిగిందని తెలిపారు. పోటిలో పాల్గొన్న ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఏవో రాధా, డాన్స్ మాస్టర్ సందీప్, సంధ్య మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## 11వ వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని 11వ వార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గంప రాజేశ్వర్ ప్రారంభించారు. 11వ వార్డులోని గల్లీలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఇంటి ముందు ఉన్న మురుగు కాలువలలో నీరు నిల్వకుండా చూసుకోవాలని చెత్తాచెదారాన్ని తడి చెత్త పొడి చెత్తగా విభజించి ప్రతిరోజు మున్సిపాలిటీ చెత్తబండిలో పాడబోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్, సంగెపు శ్రీధర్, మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీ వాసులు పలువులు పాల్గొన్నారు.

# వంద సీట్లతో కేసిఆర్ హ్యాట్రిక్ సాధిస్తారు

**వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం**

**జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు**

**జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**వెంకటాపూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, కేసిఆర్ 100 సీట్లకు పైగా ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకొని హ్యాట్రిక్ సాధిస్తారని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. జిల్లాలోని వెంకటాపూర్ మండలంలో మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. సిఎం కేసిఆర్ దేశానికే ఆదర్శమని, దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రాష్ట్రంలో నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల వేళ కాంగ్రేస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని ఆమె హితవు పలికారు. బిజెపి, కాంగ్రేస్ పాలిత రాష్ట్రాల్లో నేటికి రూ. 600 లు పెన్షన్లు ఇస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ కేసిఆర్ పథకాలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి చేరుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ పథకాలు కార్యకర్తలు ఇంటింటికి వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో నిరుపేద కుటుంబానికి చెంది, ఉద్యమ నేపథ్యం కలిగిన బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, డిసిసిబి డైరెక్టర్ లు ఎర్రబెల్లి గోపాల్ రావు, మాద్దుల రమేష్, రామప్ప పరిరక్షణ సమితి చైర్మన్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్, మల్క రమేష్, మండల నాయకులు పోరిక హర్జీనాయక్, కూరేళ్ల రామాచారి, సర్పంచ్ మేడబోయిన అశోక్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, ముడిగె రాజ్ కుమార్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, చిర్ర వీరస్వామి, నూనేటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ములుగు వార్త

# పాపయ్యపల్లెకు చెందిన 20 మంది కాంగ్రేస్ చేరిక

**యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షునిగా కాసర్ల రాజు**

**యూత్ కాంగ్రేస్ పట్టణ అధ్యక్షునిగా అభినవచారి**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లెకు చెందిన యువకులు 20 మంది కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ములుగు ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ములుగు మండల ఉపాధ్యక్షుడిగా కాసర్ల రాజు, ములుగు పట్టణ యూత్ అధ్యక్షునిగా అభినవ చారిని నియమిస్తూ ఆమె ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఈ సారి కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీ స్కీములను ఇంటింటా ప్రచారం చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైస ప్రభాకర్, నాయకులు బోద రాములు, ఒరుగంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** గిరిజన ఎమ్మెల్యే అని కూడాకుండా రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి సీతక్కపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకురాలును డ్రామాలు, రీలూ ఎమ్మెల్యే అని విమర్శించడం సరికాదని ఆయన సూచించారు. సీతక్కకు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో ఎంతో మందికి నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేసిందని ఆయన పేర్కొన్నారు. నాలుగేళ్లుగా



ములుగు నియోజకవర్గ అభివృద్ధి నిధులు విడుదల చేసిన సిడిపి నిధులు 9 కోట్లు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, దీనితో సీతక్క విధిలేని పరిస్థితిలో కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం ఏర్పాటు ములుగు ప్రజల పోరాట ఫలితమేనని, కేసిఆర్ నిండు సభలో మల్లంపల్లి మండలం ఇస్తానని నాలుగేళ్లు కాలయాపన చేశారని అశోక్ పేర్కొన్నారు. దళిత బంధు, గృహలక్ష్మీ పథకాల్లో అభ్యర్థుల ఎంపికలో పలు అక్రమాలు జరిగాయని తెలిపారు. మొదటి విడతలో ఎమ్మెల్యే సీతక్క 100 మంది అర్హులైన వారికే ఇచ్చారని అన్నారు. గృహలక్ష్మీ పథకంలో 2 వేల ఇళ్లను బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ సెల్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, నాయకులు వక్కల నర్సయ్య, దేవ్ సింగ్, కుక్కల నాగరాజు, బోద రఘు, కోగిల రాంబాబు పాల్గొన్నారు.

# కలెక్టర్ చొరవతో దివ్యాంగులకు న్యాయం

**కో ఆర్డినేషన్ సభ్యులు మంచోజు చంద్రమౌళి**



**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ములుగు జిల్లా కలెక్టర్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మీ పథకంలో దివ్యాంగులకు 5 శాతం కోటా కేటాయిస్తూ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా స్థాయి దివ్యాంగ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మంచోజు చంద్రమౌళి అన్నారు. గృహలక్ష్మీ పథకంలో వికలాంగులైనటువంటి స్త్రీ, పురుషులు, వివాహితులు, అవివాహితులు అందరు అర్హులైనని పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకు 5 శాతం అమలు చేయాల్సి ఉండగా, కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీడీఓలు అవగాహనా లోపంతో వికలాంగులకు న్యాయం చేయలేకపోతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు పొన్నం సంతోష్ గౌడ్, ఆకారపు వేణు, కదారి సాంబయ్య, నర్సయ్య, శ్వేత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో బిజెపి సంబరాలు

**బిజెపితోనే ములుగు అభివృద్ధి**

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. ప్రహ్లాద్**

**ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు మీదుగా గిరిజన యూనివర్సిటీ ప్రకటించినందుకు నరేంద్రమోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాణాసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన బిజెపి నాయకులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్ హాజరై మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజలపై నరేంద్రమోడీకి ఉన్న అభిమానంతోనే విభజన చట్టంలో పేర్కొన్న గిరిజన యూనివర్సిటీని ప్రకటించిందని తెలిపారు. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్ర సర్కారు ప్రజలకు చేసేందేమీ లేదని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో కాషాయపు జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి చల్లూరి మహేందర్, ప్రచార కార్యదర్శి దొంతిరెడ్డి రవిరెడ్డి, నాయకులు గట్టు మహేందర్, కేశెట్టి కుటుంబరావు, కొత్త సురేందర్, గాదం కుమార్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, పాపిరెడ్డి, రమేష్, కుమారస్వామి, రాజేశ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతలకు కట్టుదిట్టమైన చర్యలు

-యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నాం

-ప్రభాతవార్తతో పస్ర ఎస్సై ఎస్కే మస్తాన్



**పస్ర, ప్రభాతవార్త :** స్థానిక భద్రత పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని మండలాన్ని ప్రశాంతంగా ఉంచే దిశగా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పస్ర ఎస్సై ఎస్కే మస్తాన్ అన్నారు. మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు.

ప్ర.వా : మండలంలో శాంతి భద్రతలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్సై : ప్రజలకు అందుబాటులో ఉండి చట్టపరిధిలోని సమస్యలు పరిష్కారిస్తాను. గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తున్నాను. రోడ్డు భద్రత, ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైం పట్ల ప్రజలతో పాటు యువతను అప్రమత్తం చేస్తాను. సైబర్ నేరాల పట్ల యువతకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలీసుల పట్ల గౌరవం పెరిగేలా చేస్తాను. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్య తీసుకుంటున్నా.

ప్ర.వా : వచ్చే ఎన్నికలకు ముందస్తుగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా ?

ఎస్సై : గతంలో జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, వచ్చే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తప్పకుండా ఎవరైతే శాంతి భద్రతలకు బంగం కలిగించే వారిని, అనుమానం ఉన్న వ్యక్తులను ముందే బైండోవర్ చేస్తాం.

ప్ర.వా : గొత్తికోయల కోసం ఏమైనా సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారా ?

ఎస్సై : గూడెలలో సందర్శించి వారికి రేషన్ సరుకులను, చిన్నవాళ్ళకు దుస్తులు, ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండి హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నాం.

# చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మహేందర్

**డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా స్వామిదాసు**





**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మేకల మహేందర్‌ను, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా బానోతు స్వామిదాసును నియమించారు. ఈ నియామక పత్రాన్ని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ములుగు పివిపి లలిత శివజ్యోతి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ టి. మాధవి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు డిఎల్ఎస్ఏ చైర్మన్, డిఎల్ఎస్ఏ సెక్రటరీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ చేవ చచ్చింది..! బీజేపీ చతికిల పడింది..!!



## నేను పనులను అమ్ముకోను.. శ్రమించే వారికి పెద్దపీట వేస్తా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :**
తాను అభివృద్ధి పనులను అమ్ముకోనని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని సిరిపురం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసిడింగ్స్ లబ్ధిదారులకు అందచేసే కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తనను పిలిచి టికెట్ ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో మొత్తంగా 76కోట్ల 43లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రొసిడింగ్స్ తీసుకరావడం జరిగిందన్నారు. మిగిలిన ఎమ్మెల్సీ ద్వారా నాలుగుకోట్ల సీడీపీ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మూడునెలల్లో 76కోట్లు తీసుకవస్తే ఐదేళ్లలో ఎన్నికోట్లు తెస్తానో ఆలోచించాలన్నారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలతోనే తన రాజకీయ జీవితమని, కార్యకర్తలను, కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. శ్రమించే వాళ్లకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌ను తనను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు గెలుపిస్తారనే నమ్మకం ఉందన్నారు. నిన్నటి వరకు ఎడమొకం పెడమొఖంగా ఉన్నవారు ఈరోజు ఒకేవేదికపై ఉండడం సంతోషకరమని, గడిచిన పదేళ్లలో జరిగిన లోటును ఐదుసంవత్సరాల్లో భర్తీచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలే తగిన బలం బలగం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు మూడరోసారి అధికారంలోకి రావాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణలో మూడుకోట్ల టన్నులకు వరిధాన్యం పండించే స్థాయికి చేరిందన్నారు. వంద సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ చేవచచ్చిపోయిందని, బుల్డోజర్‌పెట్టి లేపినా లేవలేని పరిస్థితిఉందన్నారు. తుక్కుగూడలో జరిగిన సభలో సోనియా ఆరు గ్యారంటీను ఇస్తానని చెప్పడం జరిగిందని కాంగ్రెస్‌పార్టీకే గ్యారంటిలేదని ఎద్దేవా చేశారు. బీజేపీ పాలిత ప్రాంత రాష్ట్రాలలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ముచ్చటగా మూడోసారి సీఎం అవుతారని ధీమా వ్యక్తంచేశారు. పండుగల పూట అడుక్కునే వారిలా బీజేపీ, కాంగ్రెస్ వాళ్లు వచ్చి ఓట్లను అడుక్కుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీ బూర్ల లతశంకర్, రజాక్‌యాదవ్, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు, జిల్లానాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, గాదెపాక సుధాకర్‌బాబు, నాయక్, నాగరబోయిన యాదగిరి పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ

**నెక్కొండ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
క్రీడాకారులకు బహుమతులను ఎంఈఓ రత్నమాల మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ పరమేశ్వర్ అందజేశారు. సూరిపల్లి హైస్కూల్లో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీల ముగింపు సమావేశం సూరిపల్లి పాఠశాల గెజిటెడ్ మాస్టర్ బత్తుల పరమేశ్వర్ అధ్యక్షతన జరిగింది. అండర్ 14 ఇయర్స్ మరియు అండర్ 17 ఇయర్స్ బాల బాలికల ఆటలు ఘనంగా నిర్వహించామని గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ తెలిపారు. ఈ ఆటల పోటీలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాచపడిన నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి సూరిపల్లి గ్రామ సర్పంచ్ గీత భాస్కర్‌కి ఎంపీటీసీ బాదాటి శారద శ్రీనివాస్‌కి ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకట మల్లుకి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కంది కృష్ణారెడ్డి, కంది కృష్ణ చైతన్య బహుమతులు డొనేట్ చేశారు. క్రీడాకారులకు టీ షర్ట్స్ నెక్కొండ గ్రామ సర్పంచ్ సొంటి రెడ్డి యమునా రంజిత్ రెడ్డి, తోట సాంబయ్య, నెక్కొండ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుటు టీ షర్ట్స్ డొనేట్ చేశారు. బాలుర కోకో వాలీబాల్‌లో సూరిపల్లి విజయం సాధించారు. కబట్టీలో సిద్ధార్థ స్కూల్ విజయం సాధించారు. బాలికల వాలీబాల్‌లో టీఎస్‌డబ్ల్యూ ఆర్ ఎస్ నెక్కొండ బాలికలు ప్రథమ స్థానంలో నిలిచారు. కబడ్డీలో రెడ్లవాడ స్థానం సాదించారు. కోకోలో సూరిపల్లి బాలికల జట్టు ఉప్పరపల్లి బాలికల జట్టుపై విజయం సాధించారని జోన్ సెక్రెటరీ రాంబాబు తెలిపారు. క్రీడలకు తమ వంతు సహకారం అందించిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.




## నియోజకవర్గ అభివృద్ధి 2వందల కోట్ల నిధులు : ఎమ్మెల్యే రెడ్యానాయక్



**నర్సింహులపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**
డోర్నకల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో గుర్తించిన పనులను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ రూ.2వందల కోట్ల నిధులను మంజూరి చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గోపతండా, పెద్దనాగారం, నర్సింహులపేట, కొమ్ము లవంచ, రూప్లా తండా, బాసు తండ, జయపురం, గోల్‌బొడ్క, లక్ష్మిపురం, బంజర, ముంగిమడుగు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించి ముఖ్యమంత్రి కేసిఆర్ రూ.40లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంజూరి ఇచ్చారన్నారు. టెండర్లు పూరై త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని లక్ష్మినర్సింహస్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం రూ.1కోటి 20లక్షలతో ఘాట్‌రోడ్డు నిర్మాణం మంజూరి చేశారన్నారు. ఇలా ప్రతి అభివృద్ధి పనులను గుర్తించడంతోపాటు చేసి చూపిస్తున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుండి అఖండ మేజారిటీతో గెలిపించినట్లైయితే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. ఇతర పార్టీలు చెప్పె కల్లబొల్లి మాటలు నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాలోతు కవిత, తహశీల్దార్ వివేక్, వైస్ ఎంపిపి దేవేందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, సర్పంచ్, ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు మేర్గు శంకర్, రవి కుమార్, సర్పంచ్‌లు వేముల రజితరెడ్డి, లక్ష్మివెంకటేశ్వర్లు, సరోజ, సురేష్, యాకయ్య, హోలీ నాయక్, ఎంపిటీసిలు మదు, నాయకులు కిషన్ నాయక్, వంశీ ,వెంకన్న, కాలు నాయక్, సురేష్, రాంరెడ్డి, శ్రీను, అశోక్‌రెడ్డి, లక్ష్మన్ నాయక్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# కళ్లగంతలతో ఆశల నిరసన

**భీమదేవరపల్లి అక్టోబర్ 01 ప్రభాతవార్త:**
ముల్కనూరులో కళ్లకు గంతలు కట్టుకొని ఆశా వర్కర్లు నిరసన చేశారు. ఆదివారం ముల్కనూర్ తెలంగాణ స్థూపం వద్ద ఆశా వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్ కొంకల పద్మ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలు పణంగా పెట్టి ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముఖ్యపాత్ర పోషించామని గుర్తు చేశారు. గత వారం రోజులుగా 18వేల ఫిక్స్ వేతనంతో ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తాళ్లపల్లి కల్పన గొర్రె పుతిలి మాడుగుల జ్యోతి గంగా జమున అలేఖ్య కొమ్ముల స్వరూప నక్క వసంత భాగ్య తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహార చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
రైతులకు నష్టపరిహార చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. చెన్నారావుపేట, నర్సంపేట రూరల్ మరియు దుగ్గొండి మండలాల్లోని ఉప్పరపల్లి, లక్నేపల్లి, లక్ష్మీపురం క్లస్టర్ గ్రామాల బాధిత రైతులకు 2023 పంట నష్ట పరిహారం (ఇన్పుట్ సబ్సిడీ) చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 22 నుంచి ఏప్రిల్ 27వ తేదీ మధ్యలో పలు దఫాలుగా కురిసిన గాలి వాన వడగండ్ల అకాల వర్షాల కారణంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. పంటలు చేతికొచ్చే దశలో అప్పటి వర్షాలు తీవ్ర నష్టాన్ని కలుగజేసిన తీరును అర్థం చేసుకుని, రైతులకు భరోసా కల్పించేందుకు స్వయంగా సీఎం కేసీఆర్ గారే నేరుగా రంగంలోకి దిగి, ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అరోజే ఎకరాకు 10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని చెప్పారు. అదే హామీ నేడు చెక్కుల రూపంలో మీ చేతికి అందుతున్నాయని అన్నారు. రైతు కృంగిపోయిన ప్రతీసారి చేయూతనిస్తూ, భరోసా నింపుతున్న కేసీఆర్‌ని సాయం పొందిన చేతులు నిండు మనస్సుతో మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. రైతుకు ఏ కష్టం వచ్చినా కొండంతా అండగా కేసీఆర్ ఉండగా తమకు ఎలాంటి ఇబ్బందులూ రావనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరిత్యం కారణంగా గంటల వ్యవధిలో తుడిచి పెట్టుకుపోవడం అత్యంత బాధాకరం అలాంటి సమయంలో భుజం తట్టి నేనున్నా అని నిరూపించుకున్న వ్యక్తి మన కేసీఆర్ అని అన్నారు. అకాల వర్షాలతో గతంలో చాలా సార్లు నష్టపోయినం కానీ, అప్పటి నాయకులు ప్రతీసారి పంటల్ని పరిశీలించుడు, ఫోటోలకు పోజులిచ్చుడు పత్తా లేకుండా పోవుడు ఇదే జరుగుతుండే కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు అన్నారు. ఇకప్పటితో పోల్చితే వ్యవసాయం పండుగైంది. రైతుల్లో ఆనందం మొహాల్లో చిరునవ్వు శాశ్వతంగా ఉండేందుకు రైతు పక్షపతి కేసీఆర్‌కి అండగా నిలుస్తూ, గులాబీ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు ఎంపీపీ, జెడ్పీటిసి, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్ డైరెక్టర్స్, రైతు సమన్వయ బాధ్యులు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులు సమాజసేవలో భాగస్వాములు కావాలి
### జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్01, ప్రభాతవార్త**
వృద్ధులు సమాజసేవలో భాగస్వాములు కావాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. ఆదివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో 33వ ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధులు అనడం కన్నా పెద్దలు అని గౌరవించుకోవడం సమంజసం అని అనుభజ్ఞుల దినోత్సవంగా పెర్కొంటే మరింత మంచిగా ఉంటుందన్నారు. వయోవృద్ధుల కొరకు ప్రభుత్వం 2007లో చట్టం తీసుకొచ్చిందని తదనంతరం 2011లో నిబంధనలతో అమలు జరిగినట్లు తెలిపారు. పెద్దలు అధైర్యపడొద్దని ఇబ్బందులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకోస్తే పరిష్కారం ఉంటుందన్నారు. జిల్లాలో 47వేల మంది వృద్ధ ఓటర్లకు ఆసరా పెన్షన్‌లు ఇస్తున్నట్లు చెప్పారు. వృద్ధులకు ఆసుపత్రులలో, బ్యాంకులలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్‌కేంద్రానికి రాలేని వృద్ధ ఓటర్లకు ఇంటి నుండే ఓటుహక్కు వేసే అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఓటర్లందరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, డిఈవో రామారావు, మహిళ శిశుసంక్షేమ అధికారిని వరలక్ష్మి, సిడిపివో డెబోరా, సఖిసెంటర్ ప్రతినిధి శ్రావణి, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.






# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా

## దేశంలో ఎక్కడా లేనివిధంగా బిఆర్ఎస్ పార్టీ పథకాలు
## రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి అభివృద్ధి కుప్పిగంతులు
## మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా
## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



**వేలేరు అక్టోబర్ 01 ప్రభాతవార్త:**
ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతానని ఎమ్మెల్సీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని పీచర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం మండల అద్యక్షులు నరసింగరావు అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా మండల బిజెపి నాయకులు రఘునాయకుల ప్రమోద్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరిన 50 మంది అనుచరులతో చేరిన నాయకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్ఎస్ ఆద్వర్యంలో సిఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక ఏజెండాతో కూడిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలందరూ అనుభవించే విధంగా చేస్తుందని అన్నారు. గిట్టని ప్రత్యర్థ పార్టీలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి చేస్తున్నారని ప్రజలు గమనించాలని అన్నారు. నీళ్ల, నిధులు, నియామకాలనే నినాదాలతో చేసిన పోరాటానికి నిలువెత్తు రూపంగా మిట్ట ప్రాంతాల్లో సైతం పసిడి సిరులు పండించే రాష్ట్రంగా నిలుస్తుందని అన్నారు. ఒకప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన బిటిరోడ్లు, గ్రామ అంతర్గత రోడ్లు, వాటర్ ట్యాంకులు, మిట్ట ప్రాంతాల్లో తవ్వించిన మంచినీటి బావులు నేటికీ తాను చేసిన అభివృద్ధికి చిహ్నాంగా నిలిచాయన్నారు. గత 9 సంవత్సరాలుగా స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులలో బాగస్వామ్యం వహించానని, ఇకముందు కూడా అభివృద్ధికి పాటుపడతానన్నారు. మండల ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరెన్నో అభివృద్ధి పనులకు పూనుకొని వాటిని పూర్తిచేసి మచ్చలేని నాయకుడిగా నిలువాలన్నదే నా చిరకాల ధ్యేయమని చెప్పుకోచ్చారు. కాంగ్రెస్ బిజెపి జాతీయ ఎజెండాతో కాకుండా రాష్ట్ర ఎజెండాతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కుప్పిగంతులు వేస్తున్నాయని అన్నారు. అందుకు ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికలు, హామీల అమలు ప్రత్యేక నిదర్శనంగా నిలుస్తున్నాయని సెంట్రల్‌లో ఉన్న బిజెపి జాతీయ ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల్లో కూడా ఎన్నో అరచాకాలు, వ్యతిరేక చట్టాల అమలును ప్రజలందరూ చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కోట్టడం ఖాయమని, మీరు ఆశీర్వదిస్తే మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపెడతానని హామీ ఇచ్చారు. రఘునాయకుల ప్రమోద్ రెడ్డి తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం ఆహ్వానించదగ్గ పరిణామని తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. పీచర గ్రామంలోని ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో తనకు భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పిటిసి చాడ సరిత, పీసర సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ ఏలూరి వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తప్పుడు ప్రకటనను ఖండించిన జిటిఏ రాష్ట్రశాఖ

**పోచమ్మమైదాన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



జిటిఎ రాష్ట్ర కార్యవర్గం నూతనంగా ఎన్నిక జరిగిందని వచ్చిన ప్రకటనను జిటిఎ రాష్ట్ర శాఖ తరుపున వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాశ్‌గౌడ్ ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 27న హైదరాబాద్‌లో యూసఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో జిటిఎకు ఎటువంటి సంబంధం లేని ఐదుగురు వ్యక్తులు సమావేశం ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని వచ్చిన పత్రికా ప్రకటనను ఆయన ఖండించారు. జిటిఎ పేరును వాడుకుని ఇచ్చిన ఎలాంటి ప్రకటనలు న్యాయబద్దంగాను, చట్ట సమ్మతంగాను కావని తెలిపారు. జిటిఎలో రాష్ట్ర అధ్యక్షులుగా కాసం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేరోజు బ్రహ్మాచారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విశ్వనాథం గుప్తా, కోశాధికారిగా బి.సైదులు, ఉపాధ్యక్షులుగా ఖలీల్‌అహ్మద్ కొనసాగుతున్నారని తెలిపారు. జిటిఎ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా బి.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవరావు అనే వ్యక్తులు జిటిఎ పేరుతో ఆగస్టు 27న కొత్త కార్యవర్గం ఎన్నుకోబడినట్టుగా పత్రికలు ఇచ్చిన వార్తలను ఎవరూ పట్టించకోవలసిన అవసరం లేదని తెలిపారు జిటిఎ రాష్ట్ర సంఘంలో ఎటువంటి చీలికలు లేవని, తమకు వారితో ఎటువంటి సంబంధం లేదని, రాష్ట్రంలో ఉన్నది ఒకేక సంఘం జిటిఎ అని తెలిపారు. దీనికి అధ్యక్షులుగా కాసం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేరోజు బ్రహ్మాచారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విశ్వనాథం గుప్తా, కోశాధికారిగా బి.సైదులు, ఉపాధ్యక్షులుగా ఖలీల్ అహ్మద్ కొనసాగుతున్నారని గుర్తు చేశారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు

**వరంగల్ అక్టోబర్ 01 ప్రభాతవార్త:**
ఏవివి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల పోతన నగర్‌లో స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయస్థాయిలో ఉదయం 10 నుండి 11 గంటల వరకు దేశంలోని ప్రతి పట్టణం, అన్ని గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకోల్పాలని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, శుభ్రతతోనే ఆరోగ్యం అనే మెసేజ్ దీని ద్వారా ప్రజలకు తెలియాలని ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం జాతీయ రక్తదాతల దినోత్సవం కూడా కావున కళాశాల విద్యార్థులు రక్త బిందువుతో ర్యాలీ నిర్వహించడం జరిగినది 18 నుండి 60 సంత్సరాలు గల ఆరోగ్యవంతమైన ప్రజలు ప్రతి వ్యక్తి రక్తదానం చేయాలని రక్తదానంతో ఆరోగ్యంతో ఉంటారని రక్తదానంపై ఉన్న అపోహాలు వీడి ప్రజల రక్తదానం చేయాలని బ్లడ్ మోటివేటర్ శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయుల వాసుదేవుల, వాలంటీర్లు నిజాముద్దీన్, పూర్ణచందర్, సుతేష్, హిమ బిందు, ధనలక్ష్మి, నికిత తదితరులు పాల్గొన్నారు.




# మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## వేలేరు మీడియా పాయింట్ అధ్యక్షులు జంపాల అఖిల్

**వేలేరు అక్టోబర్ 01 ప్రభాతవార్త:**
వేలేరు మండలంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని అధ్యక్షులు జంపాల అఖిల్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రం వేలేరులో మీడియా పాయింట్ కార్యవర్గ సభ్యుల ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టల పలు సమస్యలపై అంశాలపై చర్చించుకున్నారు. సమావేశం అనంతరం జంపాల అఖిల్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలు ప్రభుత్వానికి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసే విధంగా నిస్వార్థంగా శ్రమను కలంను ఆయుధం చేసుకుని మీడియా వృత్తిలో కోనసాగుతున్న వేలేరు మండలంలోని జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు కేటాయించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల నివేషణ స్థలం గుర్తించి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య లేఖ ద్వారా స్థానిక తహసిల్దార్ అట్టి స్థలం జర్న లిస్టులకు అనుకూలంగా ఉందని సూచిస్తూ ఆర్డిఓకి కలెక్టర్‌కి లేఖలు పంపించి రెండు మూడు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ లేదు. ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులు ప్రత్యేక చోరవ తీసుకోని వేలేరు మండల జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు కేటాయించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలేరు మీడియా పాయింట్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి సురేష్, గౌరవ సలహాదారు ఎం.శ్రీనివాస్, మీడియా పాయింట్ సభ్యులు రేసు మధు, లింగం, కొయ్యడ సురేష్, దప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛాంజలి కార్యక్రమానికి సంఘటీతంగా కదలి రావాలి

## స్వచ్ఛాంజలి కార్యక్రమంతో ఇల్లుతోపాటు గ్రామం శుద్ధిగా ఉంటుంది
## స్వచ్ఛాంజలి లాంటి కార్యక్రమాలతోనే ఆనందం ఆరోగ్యం సాధ్యం
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ అక్టోబర్ 01 ప్రభాతవార్త:**
దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛాజలి కార్యక్రమంతో ఇల్లుతోపాటు గ్రామం శుద్ధిగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వచ్ఛాంజలి కార్యక్రమంలో భాగంగా నగరంలోని 19డివిజన్ లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘనరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు స్వచ్ఛత కోసం దేశ ప్రజలాందరూ 1 గంట శ్రమదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన ఇల్లు మన డివిజన్ ఎంత శుభ్రంగా ఉంచుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటామని ఆరోగ్యం మహా భాగ్యంతో సమానం అన్నారు. ప్రతీ గ్రామంలో నగరంలో స్వచ్ఛాంజలి కార్యక్రమానికి చేయూతను ఇవ్వాలని అప్పుడే ఆరోగ్య భారత్, ఆనంద భారత్ నిర్మాణం జరుగుతుందని యువత, మేధావులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొడల సుదర్శన్, గుర్రం సత్యనారాయణ, ఓం ప్రకాష్ కొలరియా, అల్లి అజయ్ కుమార్, మామిడాల సతిష్, పల్లకొండ కోటేశ్వర్, బైరి శ్యామ్ సుందర్, బైరి మురళీకృష్ణ, బైరి నాగరాజు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ఎమ్మెల్సీ పల్లా ప్రయత్నం..!

**- తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తి పల్లా..!!**

**- తప్పుదిద్దుకొని పార్టీకి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి డిమాండ్**



*బచ్చన్నపేట, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాలో పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించారు. శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేటలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమైక్యవాది అని, తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తి అని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వద్దన్న కమ్యునిస్టు వాది అన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో ఎకకడున్నాడో చెప్పాలని అన్నారు. తనపై తెలంగాణ ఉద్యమ రైల్వే కేసులు ఇంకా ఉన్నాయని, నీపై ఎన్ని తెలంగాణ ఉద్యమ కేసులు ఉన్నాయని సూటిగాపల్లాను ప్రశ్నించారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన ఏడేళ్లలో జనగామ నియోజకవర్గానికి ఏం చేశావో చెప్పాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డిని డిమాండ్‌చేశారు. నీ యూనివర్శిటీ, కాలేజీలో ఎంతమంది ఈ ప్రాంత విద్యార్థులకు ఫ్రీ సీట్లు ఇచ్చావని ప్రశ్నించారు. ఫీజులు, డొనేషన్లలో ఎంత తగ్గించావో చెప్పాలన్నారు. ఎంపీపీలు వెళ్లితే కలవని నువ్వు ప్రజలకు ఏం చేస్తావని ప్రశ్నించారు. పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా సోషల్‌మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌రెడ్డికి తెలియకుండా, ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా సోషల్ మీడియా వారియర్స్ మీటింగ్ ఎట్లా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్రంకోసం గత 14ఏళ్లనుంచి తామంతా ఎన్నో త్యాగాలు చేశామన్నారు. ఇప్పటికైనా తప్పుదిద్దుకుని పార్టీకి ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు.

## కడియం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :*



బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, కుమార్‌స్వామి ఆధ్వర్యంలో మండలంలోని విశ్వనాథపురం గ్రామానికిచెందిన బీజేపీ కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి, బీజేపీ యువమోర్చ జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్యతోపాటు బీజేపీ కమిటీ సభ్యులు 30మంది బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని అన్నారు.

## మంత్రిసమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మన్‌పహాడ్ కాంగ్రెస్ యువజన నాయకులు

*దేవరుప్పుల, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలకేంద్రంలో పంచాయతీరాజ్ శాక మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వారి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. మంత్రి సమక్షంలో చేరిన వారిలో వరె కుమార్, నిమ్ముల మహేష్ ఉన్నారు. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, సర్పంచ్ వరె మధు, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి పాల్గొన్నారు.

## సీఐ రాజును సన్మానించిన టీడీపీ నాయకులు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :*



స్టేషన్‌ఘన్ పూర్ పోలీస్‌స్టేష న్‌లో నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ నట్లరాజును టీడీపీ ఎస్సీ సెల్‌జిల్లా అధ్యక్షుడు మోటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ నాయకులు సీఐ రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మోహన్‌నాయక్, మండల అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి, కార్యదర్శి కలకోట రమేష్, చిల్పూర్ మండల అధ్యక్షుడు బానోతు అరుణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన విశ్వనాథపురం గ్రామసర్పంచ్ సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు అనుముల మల్లేశం, కోమటిగూడెం సర్పంచ్ గూడూరు అశోక్, నమిలిగొండ సర్పంచ్ ద్యాగల ఉప్పలస్వామి, ఉపసర్పంచ్ రామచందర్, సీఐ రాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

*తరిగొప్పుల, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :* భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ శ్రమదానం కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల సూక్తితో మన ఇంటి పరిసరాలు వీధులు, వాడలు గ్రామంలో ఎక్కడ కూడా చెత్తాచెదారం లాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి న బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. స్వచ్ఛభారత్ కింద ప్రధాని నరేంద్రమోడీ గ్రామీణ, పట్టణవాసులకు ఆరుబయట మల మూత్ర విసర్జనలు చేయకుండా నాలుకోట్ల నివాసాలకు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేలు చొప్పున ఇచ్చారన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా పల్లెలు,



పట్టణాలు పరిశుభ్రతలో పోటీపడుతూ ప్రశంసలు అవార్డులు పొందుతున్నాయని, దేశాన్ని కాలుష్యరహిత సమాజంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరై ఉందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, మండల కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ నర్సింహారెడ్డి, ఎర్రవెల్లి ప్రతాప్, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నెరాజు, జంగా వీరకుమార్, పెద్దబోయిన రాజు, గొలుసుల శ్రీధర్, జీల సతీష్ పాల్గొన్నారు.

## కురుమసంఘం భవనానికి నిధులు మంజూరు

*చిల్పూర్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలం గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కురుమసంఘం వారు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి కురుమసంఘం కమ్యునిటీ హాల్ కోరగా వారికోసం ఐదులక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా చిల్పూర్ కురుమసంఘం ప్రజలు ఎల్లవేళలా కడియం శ్రీహరికి, చిల్పూర్ గ్రామసర్పంచ్ రాజ్‌కుమార్‌కు రుణపడి ఉంటామని సంఘం నాయకులు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :*



గత నెల 15నుంచి ఈనెల 2వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ఆదివారం మండలపరిధిలోని శివునిపల్లి గ్రామంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎంపీపీ సుధీర్‌కుమార్, ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, జీపీసిబ్బందితో మూకుమ్మడి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం మొదలుకొని పరిసర ప్రాంతాలలో మొలిచిన పిచ్చిమొక్కలను, గడ్డిని చెత్తాచెదారాన్ని తీసివేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎంపీపీ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ ఇంట్లోని పరిసరాలలో పిచ్చిమొక్కలు చెత్తాచెదారం తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుమలత, ఆపరేటర్ రాజు, సిబ్బంది గుర్రం వినయ్, లాజర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## శ్రమదానం చేసిన చిల్పూర్ వాసులు

*చిల్పూర్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :* చిల్పూర్ మండలం గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చిల్పూర్ గ్రామస్తులు మండల కార్యాలయం ముందు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చెత్త రహిత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. అలాగే ఇంటిచుట్టుపక్కల శుభ్రత పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, వార్డుసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవలోభాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

*కొడకండ్ల, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలో స్వచ్ఛతాహి సేవలో భాగంగా ఆదివారం స్థానిక టీఎస్ఆర్ఎస్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మెగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వసునూరి మధుసూదన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అందె యాకన్న, కుందూరు విజయలక్ష్మీ, అమరేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు పంచాయతీ కార్యదర్శి గంట శ్రీను, టీఎస్ఆర్ఎస్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్, చిట్టి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, వీవోఏలు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, హాస్టల్ ఉద్యోగులు, గ్రామప్రజలు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఏల సుందర్

*దేవరుప్పుల, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :* దేవరుప్పుల గ్రామంలోని పేద నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్, దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన చిలుమోజు బ్రహ్మయ్య ఆదివారం మృతిచెందగా మంత్రి దయాకర్‌రావు ఆదేశాను సారం బ్రహ్మయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈదునూరి రమాదేవి, నరసింహ హరెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు కారుపోతుల యాదగిరి, నీరటి కుమార్, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పాలకుర్తి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ఈ రెండునెలలు సైనికులుగా పనిచేయాలని ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతీ ఇంటికి చేరేవిధంగా ప్రతీ ఒక్కరికి తెలిసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషిచేయాలని అన్నారు. పార్టీ విజయం కోసం ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేసే విధంగా అందరిని భాగస్వామ్యులను చేసేలా అన్నిరకాల కమిటీలు పనిచేయాలని



సూచించారు. అధికార పార్టీ అవినీతిని మోసాలను ఎండగడుతూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను పార్టీ ప్రవేశపెట్టిన హామీలను ప్రతీ గడపగడపకు చేర్చేవిధంగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మండలంలోని వీరవెన్ను గ్రామానికి చెందిన జీపీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రియాజ్, రాజు, మురళి, రాజు, గోరంట్ల ఎల్లస్వామిలు టీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్, పీసీసీ నాయకులు నిరంజన్‌రెడ్డి, రఘు యూత్ అధ్యక్షుడు హరీష్, నాయకులు జలగం కుమార్, బైరు భార్గవ్, నాగయ్య, ఈరవెన్ను, గ్రామ అధ్యక్షుడు సోమేశ్వర్, గోనె మహేందర్, అశోక్, సతిరెడ్డి, మల్లేశ్, అనిల్, సురేష్,ప్రభాకర్, ఎ.దండయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రఘునాథపల్లి,అక్టోబరు 1 (ప్రభాతవార్త) :**



మండలంలోని కోమల్ల జడ్పీ పాఠశాలలో ఆదివారం 2000-01బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 22సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనం రూపంలో ఒక్కటై వారి విద్యార్థి దశలోని తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా విద్యాబోధనలు నేర్పిన గురువులు సత్తిరెడ్డి, శ్రీరంగం, మోహినిబాయిలను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు స్వరూప, స్వప్న, రజియా, స్వప్న, ప్రియ, సతీష్, అశోక్, కుమార స్వామి, యాకూబ్‌పాషా, శ్రీనివాస్, మల్లేష్, రామకృష్ణ, యాదగిరి, మల్లారెడ్డి, మహేందర్, సదానందం, బక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిక

**దేవరుప్పుల, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని పలువురు సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీని వీడి ఇప్ప పృథ్వీరెడ్డి, నల్ల యాదగిరి, కొండ మల్లారెడ్డి నాయకత్వంలో హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని ఈసందర్భంగా పార్టీలో చేరామని వారు అభిప్రాయం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలియచేశారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వారిలో అన్నారపుకృష్ణ, మంగ సారయ్య, పెండెల సత్తయ్య, పెండెల అంజయ్య, తాటి స్వామి, కన్నరాజు, జోగు వీరస్వామి, ఒట్టిపల్లి మహేందర్, క్రరె బీరయ్య, బోయిని సోమయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జాటోతు చంద్రయ్య, ముత్తా కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాసంక్షేమం విస్మరిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**పాలకుర్తి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :**



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం నేటివరకు సుమారు 9లక్షల కోట్లరూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో జాతీయ రహదారులతో సహా రాష్ట్రంలో అనేక అభివృద్ధి పథకాలు చేపట్టిందన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, పి.శ్రీమాన్, మండలపార్టీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, కోటేశ్వర్, సోమన్న, ఎం.ఉపేందర్‌రెడ్డి, పల్లెకుమార్, మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, రాజేష్, దుంపల సంపత్, మహేందర్, నవీన్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్యశిబిరం

**పాలకుర్తి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :**



మండలకేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో ఆరాధ్య డయాగ్నస్టిక్స్ సెంటర్‌లో డాక్టర్ చిలుకమారి నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈశిబిరంలో ఉచిత పరీక్షలు, ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ 500మందికి పైగా డాక్టర్ కల్నల్ భిక్షపతి ఆదిత్యహాస్పటల్ జనగామ, డాక్టర్ చిలుమారి భరత్ రామానంతాపూర్ హాస్పటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, పోగు రాజేశ్వరి, శ్రీనివాస్, యాకయ్య, కొమురయ్య, నాయకులు కాటబత్తి రమేష్, కటారి పాపారావు, కరుణాకర్‌రెడ్డి, పాము శ్రీను, రంగయ్య, దొంతమల్ల గణేష్, వెంకన్న, పెంటయ్య, మొగుళ్ల కుమార్, కొంరయ్య, దామోదర్ పాల్గొన్నారు.

# ఖిలాషాపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

- నిరసనకు దిగిన గ్రామస్తులు
- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
- జేఏసీ నాయకుల వెల్లడి

**రఘునాథపల్లి, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** జనగామ జిల్లాలోని ఖిలాషాపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ అధ్యక్షుడు శాగ కైలాసం మాట్లాడుతూ ఖిలాషాపురం గ్రామాన్ని మండలం చేయాలని ఇప్పటికే ఎన్నో ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. పలు మార్లు



గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలంతా కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఐతే ప్రభుత్వం తమ విన్నపాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎన్నో గ్రామాలను మండలాలు చేసిన కేసీఆర్ సర్కారు తమపై ఎందుకు వివక్ష చూపుతుందో అర్థం కావడంలేదన్నారు. తమ గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్ నెరవేర్చాలని కోరారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. రాజు, దొంగ మైపాల్‌రెడ్డి, కొడిదేటి శంకర్, నక్క సుదర్శనం, శాగ శ్రీను, గజ్జి వీరవల్లయ్య, శివరాత్రి సిద్దులు, యామంకి సుధాకర్, లక్ష్మీనర్సయ్య, చంద్రమౌళి, యాదగిరి, కుమార్ పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జఫర్‌గఢ్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** ఓటు హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామసర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగరావు అన్నారు. భారత ఎన్నికల సంఘం ఇంటర్నేషనల్ డే ఆఫ్ హోల్డర్ పర్సన్స్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్ సింగారపు వెంకట్రాం నర్సయ్య మంచోజు నారాయణకు నూతన ఓటర్ రష్మిక అరుణ్‌కుమార్‌లకు శాలువాలతో సన్మానించారు. సీనియర్ ఓటరు వారియొా సందేశాన్ని నూతన ఓటువేసేవారు మద్యానికి, డబ్బులకు ఏవిధమైన ప్రలోభాలకు లొంగకూడదని, ఇచ్చిన హక్కుదానిని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని సర్పంచ్ బల్లెపు వెంకటనరసింహారావు తెలియచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఆర్ఐ అనిల్‌కుమార్, ఎంపీవో సుమన్, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వర్, బీఎల్‌వో వివేకసింగ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, వీఓఏలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గేదె అడ్డురావడంతో అదుపుతప్పిన ద్విచక్ర వాహనం

**- ఇద్దరికి గాయాలు..**

**ఆసుపత్రికి తరలింపు**

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

గదె అడ్డురావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన భూపాలపల్లి మండల శివారు జాతీయ రహదారి కమలాపూర్ క్రాస్ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గణపురం మండలం బస్వరాజుపల్లి



గ్రామానికి చెందిన తాళ్లపల్లి రమేష్-లక్ష్మీ దంపతులు పని నిమిత్తం కాళేశ్వరం వెళ్లి తిరిగి తమ ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. దీంతో మార్గం మద్యలో గేదె అడ్డు రాగా.. దానిని తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. వాహనంపై ఉన్న ఇరువురు కిందపడిపోగా ఇద్దరికి స్వల్పంగా గాయాలు అయ్యాయి. ఆ వెంటనే వారిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రైయివేటు ఆసుపత్రిలో చేర్పించారు.

# గ్రేటర్ వరంగల్‌ను స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దుతాం

**మేయర్ గుండు సుధారాణి,**

**కమిషనర్ రిజ్వాన్‌బాషా**

*పోచమ్మమైదాన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

అందరి భాగస్వామ్యంతో గ్రేటర్ వరంగరల్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతామని మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వార్షిక స్చచ్ఛతా హి సేవా 2023, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0, సపాయి మిత్ర సురక్ష, శివిర్‌లో భాగంగా ఆదివారం భద్రకాళి దేవస్థానంలో ఉదయం 10 గంటల నుంచి భద్రకాళి ప్రధాన ముఖ ద్వారం మోయిన్ రోడ్డు వరకు జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వానా బాషా, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు, మెప్మా సభ్యులు తదితరులతో కలిసి గ్రేటర్ నగర మేయర్ గుండు



సుధారాణి, పారిశుధ్య కార్మికులు, మెప్మా సభ్యులు తదితరులతో కలిసి గ్రేటర్ నగర మేయర్ గుండు సుధారాణి పారిశుధ్య కార్యకలాపాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో నుండి ప్రారంభమైన ర్యాలీలో అందరూ భాగస్వాములై ప్లేకార్డులు చేబూని పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, నినాదాలు చేస్తూ, చీపుర్లతో పరిసరాలు శుభ్రపరుస్తూ ర్యాలీ భద్రకాళి దేవాలయ ప్రధాన ముఖద్వారం మెయిన్ రోడ్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చెత్తను నిర్మూలించడంలో తాము సైతం అంటూ ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వచ్ఛ వరంగల్ నగరంగా తీర్చిదిద్దుటకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కమిషనర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ స్వచ్ఛ్‌తే సేవా పక్షోత్సవాలను ప్రారంభించడం ద్వారా స్వచ్ఛత కోసం మనల్ని మనం తిరిగి అంకితం చేసుకుంటున్నామన్నారు. జిడబ్ల్యు ఎంసి వింగ్ అధికారులు, భద్రకాళి దేవాలయం అర్చకులు శేషు, ఇఒ, మెప్మా సిబ్బంది, ట్రాన్సు జెండర్లు, నర్సింగ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో అవినీతి

**డబ్బులు వసూళ్ళు**

**చేస్తున్న నాయకులు**

*మంగపేట అక్టోబర్1, ప్రభాతవార్త*

ప్రభుత్వ పథకాల్లో అవినీతి తాండవిస్తుందని నాయకుల్లో బంధుప్రీతి, డబ్బులు ఇస్తేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని లేకుంటే ఇచ్చేది లేదని నాయకులు తేల్చి చెప్తున్నారని, అదికూడా అధికార పార్టీ నాయకులకే ఇస్తున్నారని, పేదలకు ఇవ్వాల్సి ప్రభుత్వ పథకాలు పలుకుబడి ఉన్న నాయకులు రాబంధుల్లో తన్నుకు పోతున్నారని ఎనిన్కల సమయంలో ఇంటింటా తిరుగుతూ అది చేస్తాం ఇది చేస్తామని మాయమాటలు చెప్పి నేడు అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ పథకాలను పంచుకుంటున్నారని అమాయక ప్రజల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్ళు చేస్తున్నారని మాజీ ఆత్మచైర్మెన్, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు తీవ్ర స్థాయిలో అధికార పార్టీ నాయకులపై విరుచుకు పడ్డారు. ములుగు జిల్లాలో ధళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకాల్లో దొడ్డిదారిన అక్రమ మార్గాల్లో కొంత మంది వ్యక్తులను ప్రభుత్వ పథకాలు ఇస్తామని నమ్మించి డబ్బులు వసూళ్ళు చేస్తున్నారని డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు పథకాలు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్న నాయకులను నిదీయాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ధళిత బంధు ఇప్పిస్తామని మండలంలోని కొందరు బ్రోకర్‌లకు వచ్చి మీవద్ద నుండి తీసుకున్న డబ్బులు తిరిగి తీసుకోవాలని పేదలకు ఇవ్వకుండా ఒకే కుటుంబంలో 2,3పథకాలు తీసుకున్న లబ్ధిదారులను తొలగించి అర్హులైన పేదలకు మంజూరు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. జాబితాలో ఉన్న వారిలో ప్రభుత్వం నుండి వచ్చే పథకాల్లో ఒక కుటుంబానికి ఒక పథకాన్ని అర్హులుగా ప్రకటించాలని పథకాన్ని సంబందిత అధికారులు విచారన చేయాలని అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తవద్దని హెచ్చరించారు. అధికారులు జాబితాను తీసుకుని గ్రామాల్లోకి వెళ్ళి వారు అర్హత కలిగిన వారైతే వారికి మంజూరు చేయాలని ఎలాంటి డబ్బులు లేకుండా పాదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. జెండాలు మోసిన వాకికే, అధికార పార్టీల వారికే ప్రభుత్వ పథకాలు అంటే అధికార పార్టీ నాయకులు ముందుగానే చెప్తే పేదలు ధరఖాస్తు చేసుకోరు కధా అని ఆయన అన్నారు. ఈవిషయంలో మీ గ్రామాల్లోని గృహలక్ష్మీ, ధళిత బంధు, బీసీ బంధు లబ్ధి పోందిన వ్యక్తులకు సంబందించిన జాబితాలో ఒక్కటి కాకుండా ఎక్కువ జాబితాల్లో పేరు వస్తే సంబందిత అధికారులకు వ్రాత పూర్వకంగా పిర్యాదు చేయాలని ఆయన సూచించారు. జిల్లా అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ప్రమాదమన్నారు. ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని ఆయన కోరారు.

# జాతి నిర్మాణానికి స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

*పరకాల,ప్రభాతవార్త*

జాతి నిర్మాణంలో స్వచ్ఛత పరిసరాల శుభ్రత వ్యక్తిగత శుభ్రత ప్రధాన భూమిక పోషిస్తుందని మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం బిజెపి నాయకులు స్వచ్ఛ భారత్‌లో పాల్గొని పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. అనంతరం పూర్ణచారి మాట్లాడుతూ వార్డులోని ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా తడిపొడి చెత్త వేరు చేయుట తదితర అంశాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. వార్డు పరిశుభ్రతతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని తద్వారా 9వ వార్డును స్వచ్ఛతలో ముందు వరసలో నిలపాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న రోజుల్లో కూడా ఈ కలుషితం వల్ల పర్యావరణం దెబ్బతినిఇప్పటికే ఓజోన్ పొర చాలా మట్టుకు దెబ్బతిందని మానవ మనుగడ కష్ట తరమ వుతుందని అందుకే ప్రతి ఒక్కరూ కూడా పచ్చదనం పరిశుభ్రత పాటించాలని ఆయనతెలిపారు. పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, దండు సురేష్, 37వ బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, భూర వెంకటేశ్వర్లు, బండారి కృష్ణ, మోతే సారంగం, క్యాతం శివ, గాజర్ల రాజు, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ అధ్యక్షులుగా శ్రీశైలం

*నెల్లికుదురు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి శ్రీశైలంను యూత్ కాంగ్రేస్ మండల వర్కింగ్ అధ్యక్షులుగా నియామకం చేసినట్లు యూత్‌కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సంబందిత నియామక పత్రాన్ని పార్టీ నాయకులతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రేస్ మండల వర్కింగ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన శ్రీశైలం మాట్లాడుతూ....కాంగ్రేస్‌పార్టీలో తాను నిబద్ధతతో, క్రీయాశీలకంగా కార్యకర్తగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇవ్వడం పట్ల పార్టీకి మరింత సేవలు చేసే భాగ్యం లబించిందని ఆనందిస్తున్నామన్నారు. పదవి రావడంతోపాటు బాద్యత కూడ పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పార్టీ సలహాల మేరకు కృషిచేస్తామన్నారు. రానున్న రోజుల్లో మానుకోట గడ్డపై కాంగ్రేస్ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ యువనేత రాహుల్‌గాంధీ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అయ్యప్పరెడ్డికి, జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్, కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు గోగుల అశోక్‌లతోపాటు ప్రతి కాంగ్రేస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బాస్కర్‌నాయక్, బ్రాహ్మణకొత్తపెల్లి యూత్ అధ్యక్షులు పిడుగు రాము, రేవంత్ అన్న సైన్యం అధ్యక్షులు సింగారపు సుధాకర్, వీరన్న, దేవేందర్, నరేష్, శ్రీకాంత్, భరత్, శ్రీనుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు అడ్డా ఏర్పాటు చేయాలి

*పాలకుర్తి, అక్టోబరు 1 ప్రభాతవార్త :*

హమాలీ కార్మికులకు ప్రభుత్వస్థలం కేటాయించి అడ్డా ఏర్పాటు చేయాలని సీఐటీయుజిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సర్పంచ్ యాకాంతరావు అందచేశారు. ఈసందర్భంగా సోమన్న మాట్లాడుతూ అర్హులైన హమాలీ కార్మికులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా ఐదులక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని, ఏళ్ల తరబడి హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని వారికి సరైన అడ్డ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంబటి సోమయ్య, ఏనుగుతల వెంకన్న, షేర్ సమ్మయ్య, గడ్డం పరశురాములు, తోట రాజు, పెండ్లి భాస్కర్, కత్తుల అశోక్, ఎండి.మైబు, సమ్మయ్య, యాకన్న, అబ్బాస్, అంజనేయులు, రామచంద్రం, ఎల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

## గౌడ గర్జనకు వెళ్లిన నాయకులు

*భీమదేవరపల్లి అక్టోబర్ 01 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గౌడ సంఘ నాయకులు గౌడ గర్జనకు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గౌడ జేఏసీ జిల్లా నాయకులు పృథ్వీరాజ్ గౌడ ఆధ్వర్యంలో 20గ్రామాల నాయకులు గౌడ గర్జనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సదానందం బండారి కరుణాకర్ మాచర్ల కుమారస్వామి సట్ల రాంబాబు బుర్ర సమ్మయ్య లింగయ్యసారా గౌడ నోముల రాజు తాళ్ల తిరుపతి కాసగోని రవీందర్ శ్రీనివాస్ శ్రీధర్ సతీష్ తదితరు గౌడ కులస్తులు తరలి వెళ్లారు.

# రైలు పోయిన తర్వాత ప్లాట్‌పాం పైకి వచ్చిన భూపాల్‌నాయక్

**వలసల పాలమూరు నుండి డోర్నకల్‌కు**

*ప్రభాతవార్త/ప్రతినిధి మహబూబాబాద్*

డోర్నకల్ సీటు తనకే వస్తుందని కిసాన్ పరివార్ అదినేత భూపాల్ నాయక్ ఎంతో ఆశతో ఉండటమేగాక అమెరకు కాంగ్రెస్ఇన్‌చార్జి ఠాక్రేను అట్లనే పిసిసిఅద్యక్షుడు రేవంత్‌రెడ్డిల ను కలిసి వారికి బుకెలను ఇవ్వడంతోపాటు ఈసారి డోర్నకల్ టికెట్ నాకే కేటాయించాలని కోరారు. కాని ట్రెయిన్ పోయిన తర్వాత ప్లాట్‌పాం వద్దకు వచ్చినట్లుగానే ఉందనే అబిప్రాయంను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎవ్వరు ఈ భూపాల్ నాయక్ మహబూబ్‌నగర్ (పాల మూరు) జిల్లాలోని రేవంత్‌రెడ్డి నియోజకవర్గంకు చెందిన భూపాల్ నాయక్ ఈ జులై నెలలో మానుకోటలో పిఎస్ఆర్ పంక్షన్‌హాలులో ఒక సభ ఏర్పాటు చేసి అందులో కొందరు విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇచ్చాడు. ఆ సందర్భంగా తాను ప్రజలకు సేవచెయ్యడం కోసం వచ్చానని తనకు కొరవి మండలంలోని కందికొండ వద్ద 60 ఎకరాల వ్యవసాయక్షే త్రం ఉందని చెప్పెవరకు ఈప్రాంత ప్రజలకు తెలియదు.ముందు ప్రజాసేవ అన్నాడు అప్పుడు రాజకీయాలపై మక్కువ లేదనుకున్నారు. కానితాను డోర్నకల్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేస్తానని రెండునెలల క్రితం వచ్చిప్రకటించడంతో నియోజకవర్గ ప్రజలు ఆశ్చర్యంవ్యక్తం చెయ్యడమేగాక ఇప్పటివరకు ఈనియోజకవర్గం కోసం ఏమి చేశారు నియోజవర్గంకు కొత్త ఇప్పటికే ఇద్దరు పోటి



పడుతున్నారు. అర్థికంగా కార్యకర్తలకోసం పార్టీకోసం ఖర్చుచేశారు అదిష్టానం వారిని కాదని కొత్తగా ప్రజలకు గతంలో పరిచయంలేని మీకు ఎలా టికెట్ ఇస్తారు.అనే సందేహాలను కూడా ప్రజలు వ్యక్తంచేస్తున్నారు.వలసల పాలమూ రులోనే రాజకీయాలు చెయ్యవచ్చుగదా? డోర్నకల్‌నే ఎందకు ఎంచుకున్నట్లు,ప్రజలకు సేవచెయ్యాలి అనే దృక్పదం ఉంటే సేవచెయ్య వచ్చు ఇప్పటివరకు ఏప జిల్లాలో ప్రజలకోసం ఏఏకార్యక్రమాలు చేశారు అనే విషయాలను కూడా ప్రజలకు చెబితే మంచిది. రాజకీయాలతో సంబందం లేకుండా కూడా అనేక స్వచ్ఛంద సంస్థలుపనిచేస్తూ ప్రజల మన్నలు పొందు తున్నారు. డోర్నకల్‌పై ప్రేమ ఉంటే ఈనియో జకవర్గ ప్రజలను అర్థికంగా అభివృద్దిచెయ్యడం కోసం ఇప్పటికే వివిధ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండే.కాని కేవలం రెండు నెలలక్రితం ప్రత్యక్షమై తాను ఈ నియోజకవర్గ అబివృద్దికి పాటుపడటం కోసమే ఈ డోర్నకల్ వచ్చానని అన్ని విదాలుగా వెనకబడి పోయిందని అందుకే వచ్చానని చెబు తున్న మీకు వలసల పాలమూరు మాటేమిటి? డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి రామచంద్రునాయక్ లేదా నెహ్రూనాయక్ ఇద్దరిలో ఎవ్వరికో ఒకరికి వస్తే మీరు కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేస్తారా? లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటిలో ఉంటారా అనే దానిపై కూడా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు సేవచెయ్యాలి అని ఉంటే ఎప్పుడో రావాల్సి ఉండే 60రోజుల క్రితం వచ్చి రంగంలో ఉంటానంటే ఎలా? చాలా మంది నేతలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారు. వారు అందరు ప్రజా క్షేత్రంలో ఉన్నవారే అందుకే గెలుపు గుర్రాలను గుర్తించి వారే అహ్వానిస్తున్నారు కొందరు కాంగ్రెస్‌నే ఎంచుకుని అపార్టీలకు రాజీనామా చేసి చేరుతున్నారు. బౌన్సర్లతో వినూత్నంగా ప్రచారంలో ఉన్నప్పటికి కాంగ్రెస్ అదిష్టానం భూపాల్‌నాయక్‌కు అవకాశం ఇవ్వక పోవచ్చునే అబిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

# అహింసతోనే స్వాతంత్ర్యం సిద్దించింది

**-ప్రపంచ అహింసావాది మహాత్మగాంధీ**

**-నేడు గాంధీజయంతి**

*మహబూబాబాద్, అక్టోబర్01, ప్రభాతవార్త*

అహింస మార్గం ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహనీయుడు మహాత్మగాంధీ. గాంధీజీ 1869అక్టోబర్2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించారు. ఇతని పూర్తి పేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. తండ్రి కరమ్‌చంద్‌గాంధీ, తల్లి పుత్లీబాయి. రాజ్‌కోట్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశాడు. గాంధీ చిన్నతనంలో చూసిన సత్యహరిశ్చంద్ర, శ్రవణ కుమారుడు నాటకాలు అతనిపై ఎంతో ప్రభావాన్ని చూపాయి. భవనగర్‌లో ఉన్నత విద్యను అభ్యసించి బారిష్టరు చదవడానికి ఇంగ్లాండ్ వెళ్లాడు. తిరిగి వచ్చిన తర్వాత బొంబాయిలో న్యాయవాద వృత్తి చెపట్టాడు. వృత్తిలో భాగంగా దక్షిణాఫ్రికా వెళ్లన్న క్రమంలో ఆంగ్లేయులు నల్లజాతీయుడనే ద్వేషంతో అవమానించి రైలు నుండి దింపివేశారు. వారు చేసిన అవమానాన్ని భరించలేక నల్లజాతీయులందరిని కూడగట్టి సత్యగ్రహం చేసి అక్కడి ప్రజలలో రాజకీ, సామాజిక స్పృహ కలిగించాడు. స్వదేశానికి తిరిగి వచ్చాక భారతదేశ పరిస్థితులను గమనించి స్వాతంత్ర్య సాధనే లక్ష్యంగా ఆనాటి ప్రముఖులు గోఖలే, తిలక్ తదితరు లతో కలసి ఉద్యమాన్ని ప్రారంభించాడు. అందులో ముఖ్యంగా సహాయ నిరాకరణ, విదేశ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించి అనేకసార్లు జైలుకు వెళ్లారు. అతనికి చిన్నతనంలోనే కస్తూరిబాయితో వివాహం జరుగగా ఆమె కూడా అతని ఉద్యమాలకు తోడుగా నిలిచింది. గాంధీజీకి భార్యవియోగం జరిగినప్పటికి స్వాతంత్రోద్య మాన్ని విడువలేదు. దేశ స్వాతంత్ర్యం కోసమే తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు మహాత్మగాంధీ. గాంధీజీ నడిపిన అహింస పోరాటం ఫలితంగానే 1947ఆగస్టు15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు కృషిచేసిన గాంధీజీ ప్రార్థనా మందిరంలో ఉన్న సమయంలో 1948జనవరి 30 నాధూరాం గాడ్సె గాంధీజిని కాల్చి చంపాడు. ఆనాడు ఆయన స్థాపించిన సబర్మతి ఆశ్రమం, వార్ధా ఆశ్రమం ఆయన ఆశయాలకు ప్రతిరూపాలుగా నిలిచాయి. జీవన విధానంలో సత్యం, అహింస, శాంతి ఉత్తమ మార్గాలని దృఢంగా నమ్మి ఆచరించిన మహనీయుడు గాంధీజీ. జాతిపితగా, మహాత్ముడిగా భారతీయుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచారు. అదే విధంగా ప్రపంచ మేధావుల్లో గాంధీజీ ముందువరుసలో ఉంటారు. గాంధీజీ జన్మదినం సందర్భంగా నేడు దేశమంతటా పండుగ వాతావరణంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించుకుంటారు.



## కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నాగమణి

*గార్ల, అక్టోబర్1 ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగా సీతంపేట గ్రామానికి చెందిన ఎంపిటిసి గుండెబోయిన నాగమణిని నియమిస్తు పార్టి జిల్లా అద్యక్షులు భరత్‌చంద్రారెడ్డి పత్రాన్ని జారి చేశారు. ఎంపిటిసి నాగమణి మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జిల్లా అద్యక్షులు భరత్‌చంద్రారెడ్డి, జిల్లా నాయకులు మురళినాయక్, డాక్టర్ రామచంద్రానాయక్, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, వేంనరేందర్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ పిసిసి సభ్యులు దారారెడ్డి గోపాలరెడ్డి, మండల నాయకులు సూరపురెడ్డి వెంకట్‌రెడ్డి, కొనకంచి రామకృష్ణ, జాన్సిసాగర్‌బాబు, గార్ల, బయ్యారం మండల అద్యక్షులు, సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా, నియోజకవర్గంలో పార్టి మరింత బలోపేతానికి తోడ్పటమే కాక రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి తరుపున నిలబడే అభ్యర్థుల గెలుపుకు సమన్వయంతో కృషి చేస్తామని, రాష్ట్రంలో పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వేతనాలు ఖాతాలోకి జమ అయ్యేదాకా సమ్మె ఆగదు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్01, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్8ప్రకారం పెంచిన వేతనాలు వారి బ్యాంక్ ఖాతాలోకి జమ అయ్యేవరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సిఎం కేసిఆర్ కార్మికులకు రూ.2వేలు పెంచుతున్నట్లు అసెంబ్లీసాక్షిగా హామి ఇచ్చారని పెంచిన వేతనాలు ఇప్పటివరకు అందలేదని విమర్శించారు. కొత్తమెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, సంఘం జిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ, సుజాత, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెను కొనసాగిస్తాం..

*మరిపెడ, అక్టోబర్01, ప్రభాతవార్త*

అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ జీవో ప్రకటించేంతవరకు సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు బెస్త సంపూర్ణ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. పిఆర్సి ఇస్తామని ప్రతినిధి బృందంతో మంత్రులు చర్చలు జరుపుతున్నార న్నారు. ఈ విషయంపై మంత్రులు ప్రకటన చేయకముందే వీడియోలో వార్తలొస్తున్నాయని అది నిజం కాదని స్పష్టం చేశారు. స్పష్టమైన ప్రకటన వచ్చేంత వరకు యదావిధిగా సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు హెల్త్‌డిపార్ట్‌మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్‌జాదవ్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బి.పుష్ప, కుమ్మరికుంట్ల జ్యోతి, రామలక్క, రమాదేవి, మంగమ్మ, స్వరూప, స్వర్ణ, కనకమ్మ పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రిటైర్డ్ హెచ్ఎం వెంకన్న మృతి



*మరిపెడ, అక్టోబర్01, ప్రభాతవార్త*

మండలంలోని తండధర్మారం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి హెచ్.ఎం గుగులోతు వెంకన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ వెంకన్న భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజీ ఎంపిపి వెంకన్న తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో తండాలకు మహర్దశ



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్01, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ సిఎం కేసీఆర్ హయాంలో తండాలకు మహర్దశ పట్టిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గడ్డిగూడెం గ్రామంలో రూ.90లక్షల నిధులతో గడ్డిగూడెం నుండి దుబ్బతండా కంబాలపల్లి మీదుగా బి.టి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ నేతృత్వంలో తండాలలో కూడా బి.టి రోడ్లు ఏర్పడ్డాయని గత పాలకుల హయాంలో కచ్చ రోడ్లు ఉండేవని ఇప్పుడు అవి తారురోడ్లుగా మారిపోయాయన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లూనావత్ ప్రియాంక, సర్పంచ్ రమేష్, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, తేళ్ల శ్రీను, అశోక్, యాస వెంకట్‌రెడ్డి, సుదగాని మురళి, నర్సింగ్ వెంకన్న, గట్టయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిలు, గ్రామపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలి

*కురవి, అక్టోబర్01, ప్రభాతవార్త*

వికలాంగులకు రూ.10వేల పెన్షన్‌ను పెంచాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సుదనపల్లి గ్రామంలో మాట్లాడుతూ.. ఎలక్షన్‌కు ఇచ్చిన హామిని అమలుపరుచాలన్నారు. వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలన్నారు. వికలాంగులకు ఉచిత కరెంట్ ఇవ్వాలని, రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్‌లు మంజూరు చేయాలని, సుదనపల్లి నూతన గ్రామకమిటీ అధ్యక్షునిగా ఈర్రి యాకయ్య, ఉపాధ్యక్షులుగా బైరి వీరన్న, ఆడిదల సత్తెమ్మ, ఎల్లయ్య, కార్యదర్శిగా నీలం అశోక్, సహాయ కార్యదర్శిగా గాండ్ల భద్రయ్య, ఎల్లం శ్రీలత, ఈరి వెంకటయ్య, గంగాధరి వెంకన్న, సభ్యులు భూపతి, రాములమ్మ, ఉమ, సీతారామయ్య, ఉపేందర్, చంద్రయ్య, నర్సయ్య, ఎస్.కె పాషా, ఉప్పలయ్య, వెంకటయ్య, రడం గౌరమ్మ పాల్గొన్నారు.

## పియంకు కృతజ్ఞతలు తెలిపిన సీతయ్య

*మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) అక్టోబరు 1 ప్రభాతవార్త*

విభజన చట్టంలో పొందుపర్చిన గిరిజన యూనివర్శిటిని ఏర్పాటు చెయ్యడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు యాప సీతయ్య హర్షం వ్యక్తం చేశాడు. ములుగు జిల్లాకేంద్రంగా సమ్మక్క సారలమ్మ పేరుతో గిరిజనయూనివర్శిటిని ఏర్పాటు చేస్తున్నామని అందుకు 900వందలకోట్ల రూపాయల నిదులను ప్రధాని కేటాయించామని ప్రకటించడం పట్ల సీతయ్య పియంకు దన్యవాదలు తెలిపాడు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్

నెల్లికుదురు,అక్టోబర్ 1, ప్రభాతవార్త

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి నాయకులు,కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు సూచించారు.ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండలంలోని ఆరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులను ప్రకటించే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లలతో కలిసి నియామక పత్రాలను అందచేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులను ప్రకటించిన గ్రామాల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి...1) బ్రాహ్మణకొత్తపెల్లి కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా పిట్టల మురళి 2) బంజర కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా బొమ్మెజు అనీల్ 3) హనుమాన్‌నగర్ తండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా లింగ్యానాయక్ 4)బోటిమీది తండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా జాటోతు వీరన్న నాయక్ 5) మునిగలవీడు కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా ఇసంపెల్లి వెంకటేష్ 6) దుర్గాభవాణి తండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా గుగులోతు లాలును నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ హక్కుల సాధనకు ఉద్యమించాలి

నెల్లికుదురు,అక్టోబర్ 1, ప్రభాతవార్త



గౌడ సంఘం హక్కుల సాధనకై గౌడ కులస్తులు ఐఖ్యతతో ఉద్యమించాలని మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గౌడసంఘం అధ్యక్షులు పెరుమాండ్ల చిన్న శంకర్,నాయకులు వెంకటసోములు గౌడ్‌లు తెలిపారు. ఆదివారం గ్రామంలో శ్రీకంఠమహేశ్వరస్వామి,సురమాంబ,ఎల్లమ్మదేవి తల్లి,వన మైసమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...గౌడ కులస్తులు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలన్నారు.గౌడ కులస్తులకు తాళ్ళు ఎక్కిదిగే యంత్రాలను అందివ్వాలని,గాయాల బారిన పడి మంచానపడ్డ వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందివ్వాలని, బిసి బందులో గౌడ్‌లను చేర్చి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కులం సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు తాళ్ళ వెంకన్న,సభ్యులు శ్రీనివాస్, వెంకటస్వామి, సుధాకర్, ప్రభాకర్, వెంకన్న, ఐలయ్య, మురళి, శ్రీరాములు,లింగమూర్తి,ప్రవీన్,రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు

పెద్దవంగర, అక్టోబర్01, ప్రభాతవార్త



స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో సర్పంచ్ లక్ష్మిరామచంద్రయ్యశర్మ, ఎంపివో సత్యనారాయణ, కార్యదర్శి వెంకన్నలు గ్రామప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు నిర్మించడం, సీజనల్ వ్యాదుల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉపాధిహామి పనులకు వెళ్లే వారికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా క్యారీబ్యాగ్స్, వాటర్‌బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సుధీర్‌కుమార్, లింగమూర్తి, శ్రీరామ్ రాము, చిలుక బిక్షపతి, డైరెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

తొర్రూరు రూరల్, అక్టోబర్01, ప్రభాతవార్త




పెరిగిన టెక్నాలజి ఫొటోగ్రఫి రంగాన్ని దెబ్బతీసిందని ఆర్ధికంగా చితికిన ఫొటోగ్రాఫర్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఫొటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మేరుగు కరుణాకర్ కోరారు. హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్‌లో ఈ నెల 6నుండి8వరకు జరిగే ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌లను ఆదివారం డివిజన్‌కేంద్రంలోని విశ్రాంతిభవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చరిత్ర మొదలు నేటి వరకు ప్రపంచంలో జరిగే ప్రతీ సంఘటన ఫొటోగ్రాఫర్ చేతి నైపుణ్యం వల్ల నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కనిపిస్తున్నాయన్నారు. ఒక చాయాచిత్రం వందల పదాలకు సమానమని, అపురూపమైన దృశ్యానికి నిదర్శనమన్నారు. మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసేది ఒక్క ఫొటో మాత్రమేనని, ఫొటోలు తీయడం అద్భుత కళ అని పెర్కొన్నారు. ఫొటో, వీడియోగ్రాఫర్స్‌కు మేలు జరిగేలా తెలంగాణ సర్కార్ ఒక పథకాన్ని తీసుకొచ్చి ఆర్ధికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఫొటోగ్రాఫర్ల పాత్ర కీలకమని దీనిని దృష్టిలో ఉంచుకొని నెలకు రూ.10 వేలు గౌరవ వేతనంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు మాచర్ల వెంకన్న, మండల కోశాధికారి పస్తం సాయికిరణ్, మాజీ అధ్యక్షుడు సాధు సుమన్, నల్ల ఎల్లారెడ్డి, వెంకటాద్రి, కల్లూరు శ్యామ్‌కుమార్, పైండ్ల వినయ్‌కుమార్, గండి సిద్దు, మద్దెల సురేష్, కొమ్ము యాకయ్య, హరిమోహనాచారి, రవి, ప్రకాష్, నాగరాజు, వహీద్, గోపి, శ్రీకాంత్, ఆనంద్, రాజు, రాజేష్, నజీర్, రాజు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక చేయూత

తొర్రూరు రూరల్, అక్టోబర్01, ప్రభాతవార్త

మండలంలోని సోమారం గ్రామంలో భాషబోయిన ఐలయ్య ఇటీవల మరణించగా కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ధికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎవరు సమస్య వస్తే అధైర్యపడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మేకల కుమార్, గ్రామపార్టీ అధ్యక్షుడు కక్కెర్ల సహదేవ్, సముద్రాల రాజు, కొమురయ్య, పెద్దసమ్మయ్య, బందు ఉప్పలయ్య, గాందారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ఇనుగుర్తి,అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల సపంత్‌కు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంపి మాలోతు కవిత క్యాంప్ కార్యాలయంలో రూ.25వేల విలువైన చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జీ వినయ్‌గౌడ్,భూక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా శివాజీ

ఇనుగుర్తి,అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని చెట్లముప్పారం గ్రామానికి చెందిన కాలేరు శివాజీని కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపిన నియామక పత్రాన్ని జిల్లా కేంద్రంలో ఆదివారం అందచేశారు.ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ... తన నియమకానికి సహకరించిన డాక్టర్ మురళినాయక్, సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల యూత్ అధ్యక్షులు అనుమాండ్ల జగన్,పిట్టల నరేష్, చిన్నబోయిన వీరేషం,గుర్రం శివ,కారుపోతుల నరేష్,కాలేరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతకుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

పెద్దవంగర, అక్టోబర్ 01, ప్రభాతవార్త

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం ముత్తినేని కమలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా పాలకుర్తి నియోజకవర్గ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మండల నాయకులతో కలసి వారి కుమారులు ముత్తినేని విష్ణుమూర్తి, వెంకన్నలను పరామర్శించి రూ.5వేల ఆర్ధికసాయం అందజేశారు. కాగా కొద్దిరోజుల క్రితం వెంకటమల్లు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల ఆర్ధికసాయం చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇటీవల ఇంటికి వచ్చిన ఎస్.కె రంజాన్‌ను పరామర్శించి రూ.2వేల సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి, జిల్లా ఉపాధ్యక్షుడు దుంపల శ్యాం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సీతారాం, మండల నాయకులు దాసరి శ్రీను, అనపురం శ్రీను, గ్రామపార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, బోల్లు వెంకన్న, యాకయ్య, ఎల్లయ్య, వెంకన్న, రవి, సోమేశ్వర్, సుధాకర్, భాస్కర్, క్రిస్టఫర్, సతీష్, సోములు, ప్రశాంత్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అప్పరాజుపల్లిలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల విడుదల చేసిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. వాల్‌పోస్టర్లు ప్రదర్శించి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే గ్యారంటీ పథకాల ద్వారా ప్రజలు లబ్దిదపొందుతారని ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, నాయకులు అమరేందర్‌రెడ్డి, రాందాసు, బాబు, యాదగిరి, వెంకటేశ్వర్లు, భరత్, రాకేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



**దుబ్బగూడెం గ్రామకమిటీ ఎన్నిక..**

మండలంలోని దుబ్బగూడెం కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు రమేష్‌నాయక్ ప్రకటించారు. అధ్యక్షుడిగా తేజావత్ రవి, ఉపాధ్యక్షుడిగా మక్కిడి వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా దారావత్ సుందర్, యూత్ అధ్యక్షుడిగా బానోతు రాజేష్, కార్యదర్శిగా భూక్య రవిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గంగారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్య జీవనం కొరకు పారిశుధ్యా ్యనికి ప్రాధాన్యతనివ్వాలని గంగారం జెడ్పీటీసీ ఈసం రమ అన్నారు. మండలంలోని చింతగూడెం గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. పారిశుద్యంపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ రమ మాట్లాడుతూ ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడడం కన్న మన గ్రామాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఎవరి ఇంటి పరిసరాలను వారే ప్రతి నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. తద్వారా ప్రజలు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సామూహిక పారిశుద్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. నీటి వనరుల వద్ద శుభ్రతను పాటించాలన్నారు. క్లోరినేషన్ చేయించి రక్షిత మంచినీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి సింధూజ, ఉపసర్పంచ్ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడాన్ని హర్షిస్తూ బిజెపి గిరిజనమోర్చా మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ మాట్లాడుతూ పిఎం మోడీ ప్రకటనతో తెలంగాణాలో గిరిజన యూనివర్సిటీ కల నెరవేరిందన్నారు. మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని దీనితో మరోసారి రుజువైందన్నారు. గిరిజన యూనివర్సిటీని ఏజెన్సీలోని ములుగు కేంద్రంగా ఏర్పాటు చేయడం అది కూడా ఆదివాసీల ఆరాధ్యదైవాలైన సమ్మక్కసారాలమ్మల పేరుతో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల ఉన్న చిత్తశుద్దిని బహిర్గతం చేస్తున్నదన్నారు. అదే విధంగా జాతీయ పసపుబోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల కష్టాలు కూడా ఈ రాష్ట్రంలో తీరనున్నాయన్నారు. తెలంగాణా ప్రాంత అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, శ్రీశైలం, రవిసింగ్‌రాథోడ్, భాస్కర్, నాగరాజు, మల్లేష్, వెంకటేశ్వర్లు, రాజు, అరవింద్, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆక్సిజన్ కాన్సంట్రేట్ అందజేత




కేసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

విలేజి కేసముద్రం గ్రామంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ కాన్సంట్రేట్ అందజేసిన సంఘటన ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన వేంశెట్టి శ్రీనివాస్ భార్య కనకలక్ష్మి మూడు మాసాలుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న క్రమంలో తమ వంతు సాయంగా స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వారికి ఆక్సిజన్ పరికరం అందజేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, శ్రీహరి, నరసయ్య, డాక్టర్ చంద్రశేఖర్, సత్యనారాయణ, సమ్మిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, కుమారస్వామి, కృష్ణారెడ్డి, అశోక్, డాక్టర్ మోహన్, వీరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో శ్రమదానం

కేసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్వచత హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ప్రజా ప్రతినిధులు, అధికారులు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిపి ఒలం చంద్రమోహన్‌లు మాట్లా డుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ప్రజలు పారిశుద్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణరావు, సర్పంచ్ ప్రభాకర్, ఎంపిడిఓ రవీంద్ర, ఎంపిఓ ప్రసాదరావు, నీలం దుర్గేష్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి నిరసనలో పాల్గొనండి

కేసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

జర్నలిస్టుల హక్కుల రక్షణ కొరకు ఈనెల 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని కేసముద్రంలో నిర్వహించనున్న జర్నలిస్టుల శాంతి నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి సంపత్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. శాంతి నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన తెలుపుతారని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలు, అర్హులకు అక్రిడేషన్లు, రైల్వే ప్రయాణ రాయితీ పునరుద్దరణ, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూంల కేటాయింపు తదితర డిమాండ్లపై ప్రభుత్వానికి తమ గళం వినిపిస్తారని సంపత్‌కుమార్ తెలిపారు.




## శౌర్య జాగరణయాత్ర ప్రారంభం



గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించనున్న శౌర్య జాగరణయాత్రను ఆదివారం గూడూరులోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయం నుండి ప్రారంభించారు. తెలంగాణ ప్రాంత భజరంగ్‌దళ్ సహ సంయోజక్ వెంకటేష్ ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిచడంతో పాటు శాస్త్రీయ ప్రాముఖ్యతను అర్థం చేసుకునే విధంగా అవగాహన కలిగించే లక్ష్యంతో శౌర్య జాగరణయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం లక్ష్యంగా ఏర్పడిన భజరంగ్‌దళ్ ఆ నిర్మాణం పూర్తయిన సందర్భంగా హిందూ సమాజ సంఘటితం కొరకు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ ప్రతినిధులు కృష్ణమోహన్, మేర్గు నరేష్, మల్లోజు శ్రీను, శామితేజ్, రాజు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ప్రాంగణం శుభ్రం చేసిన వాకర్స్

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త



గూడూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్యం కేంద్రం ప్రాంగణాన్ని శనివారం స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభ్రం చేసారు. పరిశుభ్రత కోసం చేయిచేయి కలుపుదాం అన్న కేంద్ర ప్రభుత్వ నినాదంలో భాగంగా ఈ సామాజిక కార్యక్రమం చేపట్టినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో ఏర్పడిన వాకర్స్ అసోసియేషన్ స్వచ్ఛత కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నదన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం కొరకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని ఊడ్చి చెత్తాచెదారం తొలిగించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బాలునాయక్, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, గోపినాథ్, కొమ్మాలు, వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌పో పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎక్స్‌పో వాల్ పోస్టర్లను ఆదివారం గూడూరులో ఆవిష్కరించారు. ఈమేరకు సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ కెబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ ఎక్స్‌పోకు మండలంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు అందరు తరలి వెళ్లాలని కోరారు. ఈ ఎక్స్‌పోలో పాల్గొని వృత్తిలో నైపుణ్యతను మరింత పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిఐ ఫణీధర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా సంక్షేమ సంఘం ప్రతినిధులు బాలచందర్, శ్రీధర్, గిరి, సోము, వెంకట్, ప్రభాకర్, లాల్‌సింగ్, నర్సింహా, ఎఎస్ఐ శ్యాంసుందర్, హెచ్‌సి కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



# అన్ని మతాలకు ప్రాధాన్యత

## పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హన్మకొండ,ప్రభాతవార్త**

రాష్ట్రంలో అన్ని మతాలకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని పంచాయితీరాజ్‌శాఖ మ ంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.ఆదివారం హన్మకొండలోనిఅలంకార్ జంక్షన్ వద్ద కల్గిధర్ గురుద్వార సాయబ్ సిక్కు కమిటీ హాల్‌కు రూ.20లక్షలతో మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు,ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రాక ముందు రాష్ట్రం ఎట్లా ఉండేది అనేది అందరూ ఆలోచించుకోవాలన్నారు. పదేళ్లలో అద్భుతమైన ప్రగతిని సాధించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీరు తాగునీరు అందుతుందని అన్నారు.గతంలో రూ.రెండు వందల రూపాయలు పెన్షన్ ఇచ్చేదని దానిని పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.మతద్వేషాలు లేకుండా గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యులు,దర్శన్‌సింగ్,స్థానిక కార్పొరేటర్ చీకటి ఆనంద్,శారద,మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, సిరాజుద్దీన్‌పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్01, ప్రభాతవార్త**

ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ సీసన్-2 కార్యక్రమంలో శనివారం పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద నిర్వహించిన ఏక్ తారిక్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదానంలో పాల్గొని రోడ్లు ఊడ్చి, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి జీవిన విధానంలో ప్రజలు శరీరానికి పనిచెప్పట్లేదని తద్వారా వివిధ రకాల వ్యాదులకు గురవుతున్నారన్నారు. ప్రజలు తమ పనులతోపాటు వ్యాయామం చెయాలన్నారు. తద్వారా ఆరోగ్యంగా ఉండోచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు ఇమ్మానియేల్, వైస్ చైర్మన్ ఎండి.ఫరీద్, కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా డిఎంసి విజయ, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, రాజేష్, మున్సిపల్ సిబ్బంది, మెప్మాలు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగానికి అగ్రిటెక్ సేవలు భేష్

## సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ

**పోచమ్మమైదాన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

రైతాంగానికి మన అగ్రిటెక్ అందిస్తున్న సేవలు భేష్ అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. ఆదివారం వరంగల్ ఎనమాముల వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో భాగంగా మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధునిక వ్యవసాయ పరికరాల ఎక్స్పోను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి డ్రోన్ స్ప్రేయర్‌ను ఎగుర వేసి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌తో కలిసి మన అగ్రిటెక్‌లో నూతనంగా నిర్మించిన సెమినార్ హాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఆధునిక యుగంలో వ్యవసాయానికి కావల్సిన అత్యధునిక పరికరాలను అందిస్తూ రైతులకు ఆధునిక పరికరాలతో ఎలా వ్యవసాయం చేయాలో అవగాహన కలిపంచడంతో పాటు అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న మన అగ్రిటెక్ ఎండి పాశికంటి రమేష్‌ను అలాగే సంస్థ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు, మార్కెట్ సిబ్బంది మన అగ్రిటెక్ సిబ్బంది పాల్గొన్నారు.





# వయోవృద్దుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**హన్మకొండ,ప్రభాతవార్త**

అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలు,పిల్లలు దివ్యాంగులు,వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర ్యంలో ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జెండా ఊపి చేయూత వాహనం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్దులు అపార భవిష్యత్ జ్ఞాన సంపన్నులని వారి ఆలోచన విధానం,సలహాలు సూచనలు పాటిస్తే భవిష్యత్ దిశా నిర్దేశించుకోవచ్చునని అన్నారు.అయితే కాలానుగుణ మార్పులుఅనారోగ్య సమస్యల మూలంగా కన్న పిల్లలు పట్టించుకోకపోవడంతో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారని న్న పిల్లలే లోకంగా భావించి వారి ప్రయోజనాల కోసం తినితినక వారిని ప్రయోజకులను చేసాకా వారిని పట్టించుకోకపోవడం బాధకరమని అన్నారు. సమస్యలు ఉన్న వారు తన క్యాంపు కారా ్యలయానికి రావాల్సిన పని లేదనిఒక్క ఫోన్ చేస్తే తానే ప్రత్యక్షంగా వయోవృద్దుల చెంతకు చేరి వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా,ఆర్డీవో రమేష్,పరిశ్రమల జనరల్ మేనేజర్ హరిప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య, నవీన్,ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితారెడ్డి,ఆఫీస్ సూపరింటెండెంట్ లక్ష్మికాంత్‌రెడ్డి,ఎఫార్వో రవిక్రిష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ ్కుమార్,జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెరాల యుగేందర్,దామెర నర్సయ్య, పీఎల్ఎన్‌రావు, ప్రొఫెసర్ విజయలక్ష్మి,డీఈవో గీతాలక్ష్మి,సిడిపివో భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 75 వసంతాల వేడుకలు

## వరంగల్ ఛాంబర్‌ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రి వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

**పోచమ్మమైదాన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్సు వారు నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలను వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాశ్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ 1948లో వర్తక సంఘంగా ఏర్పడిన ఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరువాత రూపాంతరం చెంది 1967లో ఛాంబర్ ఆఫ్ కామర్సుగా మారిందన్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు లేవని, కేవలం కార్మికులు ఈ మార్కెట్‌పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. రైతులందరూ పసుపు, మిర్చి, పత్తి ఇలా అన్ని రకాల పంటలు తీసుకు రావడం వల్లనే ఈ మార్కెట్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధికి రైతుల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. గతంలో ఇక్కడ అజంజాహి మిల్స్, తోళ్ల పరిశ్రమలు ఎనమాముల మార్కెట్ వ్యాపార వాణిజ్యాలలు ఉపాధికి తోడ్పడ్డాయని, నేడు ఆ పరిశ్రమలు అంతరించి పోయాయని, కేవలం మార్కెట్ మాత్రమే ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఇంటిగ్రేటేడ్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నామని, ఆర్తిదారులకు లైసెన్సులు అందిచామని అన్నారు. నాడు హరిష్‌రావు మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇదే చాంబర్‌ఆఫ్ కామర్సుకు 30 గుంటల స్థలాన్ని కేటాయించారని, నేడు చాంబర్ ఆఫ్ కామర్స భవనం నిర్మించుకోవడానికి రూ. కోట్లు అందిచడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, హ్యాండిక్రాఫ్ట్ చైర్మన్ సంపత్ కుమార్, మాజీ మేయర్ గుండా ప్రకాశ్, రాష్ట్ర సరోగసి బోర్డు సభ్యులు హరి రమాదేవి, చఆంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్, ఛాంబర్ ఆఫ్ కామర్స కమిటీ సభునయలు కటకం పెంటయ్య,తోట సంపత్,కుమారస్వామి, కార్పొరేటర్ చింతాకుల అనిల్ పాల్గొన్నారు.




వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
హన్మకొండ జిల్లా : కాజీపేట, ధర్మసాగర్, దామెర, ఆత్మకూర్, శాయంపేట, సుబేదారి, నయింనగర్, వడ్డేపల్లి, బాలసముద్రం, విద్యా విభాగం , వైద్య విభాగం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364